




epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 182 | 29-09-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00


# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

## తెలంగాణలో కాంగ్రెస్ నిరసనలు



కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా మరోసారి నిరసనలు వెల్లువెత్తాయి. దాదాపు అన్ని రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘం తీరును వ్యతిరేకిస్తూ, ఎన్నికల ప్రక్రియను భ్రష్టుపట్టించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నేతృత్వంలో ఆందోళనలు చేపట్టారు. నిరసనల్లో భాగంగా హైదరాబాద్ లో తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సోమవారం (సెప్టెంబర్ 28) టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో ఈ ఆందోళన నిర్వహించారు. నెక్లెస్ రోడ్డు నుంచి ఈసీ ఆఫీసు వరకు భారీర్యాలీగా తరలివెళ్లారు.

ఈ నిరసనలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు పారదర్శకత, జవాబుదారీతనం అవసరమని స్పష్టం చేశారు. సీఈసీపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



### రూ.5కే నాణ్యమైన భోజనం

## అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు

మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ఉదయం ముషీరాబాద్ లో పర్యటించారు. ముందుగా బాగ్ లింగంపల్లి లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా నిర్వహించే స్ట్రీట్ వెండర్స్ కి సంబంధించిన ఎగ్స్ షాప్ ప్రారంభించారు. మహిళా సంఘాలకు 1.20 కోట్ల రూపాయల సున్నా వడ్డీ రుణాలు చెక్కు అందించారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫారం అందించారు. ముషీరాబాద్ లోని బాగ్ లింగంపల్లి వార్డ్ 163 వద్ద 1.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ాచిఆ డ్రెయిన్ సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు,

2



### ఖైరతాబాద్ ఉప ఎన్నికలో దిమ్మ

## తిరిగే రిజల్ట్స్ వస్తాయి: దానం నాగేందర్

ఖైరతాబాద్ ఉప ఎన్నికపై దానం నాగేందర్ (ఋఋఎ చీఋస్త్రవఅఎవతీ) కీలక వ్యాఖ్యలు చేశారు. సర్ ప్రభావం ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉండదని స్పష్టం చేశారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మీడియాతో దానం నాగేందర్ మాట్లాడారు. ఉప ఎన్నికలో దిమ్మ తిరిగే రిజల్ట్స్ వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎవడు కొడితే మైండ్ బ్లాక్ అవుతుందో.. అలా రిజల్ట్స్ ఉంటాయని కుండ బద్దలు కొట్టారు.

2



## ఇలాంటి ప్రభుత్వానికా నేను మద్దతు ఇచ్చింది: చిరాగ్

బిహార్‌లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై లోక్ జన్‌శక్తి పార్టీ (ఎల్జేపీ) అధ్యక్షుడు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న నేరాల నేపథ్యంలో సమ్రాట్ చౌధరి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

2

### ఎంపీల అనర్హత పిటిషన్ల ఆలస్యంపై సుప్రీంకోర్టు

## సంచలన వ్యాఖ్యలు



ఎంపీల అనర్హత పిటిషన్ల ఆలస్యంపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇతరులకు మార్గదర్శకాలు ఇచ్చే ముందు మనం అద్దంలో చూసుకోవాలని జస్టిస్ జోయ్ మల్యా బాగ్చీ పవర్ ఫుల్ కామెంట్స్ చేశారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ల కాలయాపనపై విచారణ సందర్భంగా న్యాయవ్యవస్థపై విమర్శలు చేశారు. కోర్టుల్లో ఆయా పెండింగ్ కేసులను గుర్తు చేస్తూ ఫిరాయింపుల నిరోధక చట్టం విచారణపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

2



### టీఎంసీ పేరు, గుర్తు

## వివాదం.. ఈసీకి సుప్రీంకోర్టు కీలక డెడ్‌లైన్..

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పేరు, ఎన్నికల గుర్తుపై కొనసాగుతున్న వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరు వర్గాలు తమ వాదనలు, అఫిడవిట్లు సమర్పించేందుకు నాలుగు వారాల సమయం ఇచ్చింది. ఆ ప్రక్రియ పూర్తైన తర్వాత మూడు నెలల్లోగా వివాదంపై తుది నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

2



### 'ప్రజల మధ్య ప్రశ్నిస్తే చెంపదెబ్బ..

## పేపర్ లీక్స్ గురించి అడిగితే లాఠీ-చార్జ్'

2

## మరో కీలక ప్రయోగానికి సిద్ధమైన స్పేస్ ఎక్స్.. భారత్ మీదుగా..



2

# ఖైరతాబాద్ ఉప ఎన్నికలో దిమ్మ తిరిగే రిజల్ట్స్ వస్తాయి: దానం నాగేందర్

హైదరాబాద్,

ఖైరతాబాద్ ఉప ఎన్నికపై దానం నాగేందర్ (ఝఖుఖుఎ చీఖ్రవఅసవతీ) కీలక వ్యాఖ్యలు చేశారు. సర్ ప్రభావం ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉండదని స్పష్టం చేశారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మీడియాతో దానం నాగేందర్ మాట్లాడారు. ఉప ఎన్నికలో దిమ్మ తిరిగే రిజల్ట్స్ వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎవడు కొడితే మైండ్ బ్లాక్ అవుతుందో.. అలా రిజల్ట్స్ ఉంటాయని కుండ బద్దలు కొట్టారు.

**బీజేపీ ఓటు చోరీకి పాల్పడుతోంది..**

బీజేపీ సీఈసీని అడ్డంపెట్టుకొని ఓటు చోరీకి పాల్పడుతోందని దానం నాగేందర్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఓటు చోరీతోనే గెలిచారని ఆరోపణలు చేశారు. ఓటు చోరీకి పాల్పడకపోతే కిషన్‌రెడ్డి అసలు గెలిచేవారే కాదని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోనైనా జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని దానం నాగేందర్ కోరారు.

# ‘ప్రజల మధ్య ప్రశ్నిస్తే చెంపదెబ్బ.. పేపర్ లీక్స్ గురించి అడిగితే లాఠీచార్జ్’

ఇంటర్‌నెట్ డెస్క్:

ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తను ఢిల్లీ మంత్రి పర్వేశ్ శర్మ చెంపదెబ్బ కొట్టడంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రజల మధ్య ప్రశ్నిస్తే, చెంపదెబ్బ కొడుతున్నారని, పేపర్ లీకుల గురించి మాట్లాడితే లాఠీచార్జి చేయిస్తున్నారని బీజేపీ ప్రభుత్వాలపై ఎక్స్‌లో ఆయన మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రశ్నిస్తే మాట్లాడే అవకాశం ఇవ్వకుండా మైక్ స్విచ్ఛాఫ్ చేస్తారని విమర్శించారు.‘ఇటీవలే ఢిల్లీలో ఓ ఆప్ కార్యకర్తను మంత్రి పర్వేశ్ వర్మ చెంపదెబ్బ కొట్టడాన్ని దేశమంతా చూసింది. మంత్రి కార్యాలయం ముందే రోడ్డును తవ్వారు. అదేంటని ఆ కార్యకర్త అడుగుతున్నారు. ఆ సమయంలో ఆయన చేతిలో కెమెరా ఉంది. అంతే.. మంత్రి పర్వేశ్ ఆయనపై చేయిచేసుకున్నారు. ఆయన చెంపపై కొట్టారు. ఓటు చోరీ కారణంగా ఎన్నికల్లో ఓడిపోతామనే భయం అలాంటి వారికి లేదు. అందుకే వారు ఇష్టమొచ్చినట్లు, అహంకారపూరితంగా ప్రవర్తిస్తున్నారు. ప్రజల ఓట్లు పొందకుండానే అధికారంలోకి వచ్చిన వారు ప్రజలను పట్టించుకోరు’ అని రాహుల్ ట్వీట్ చేశారు.

# ఇలాంటి ప్రభుత్వానికా నేను మద్దతు ఇచ్చింది: చిరాగ్

ఇంటర్నెట్ డెస్క్:

బిహార్‌లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై లోక్ జన్‌శక్తి పార్టీ (ఎల్జేపీ) అధ్యక్షుడు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న నేరాల నేపథ్యంలో సమ్రాట్ చౌధరి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. మహిళలపై లైంగిక దాడులు వంటి నేరాలు పెరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోందని ఆయన మండిపడ్డారు. సోమవారం పట్నాలో మీడియాతో ఆయన మాట్లాడారు. బిహార్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, ముఖ్యంగా మహిళలపై నేరాలు పెరుగుతుండడం ఆందోళనకరంగా ఉందన్నారు. ‘మహిళలతో పాటు రాష్ట్ర ప్రజలను కాపాడడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్లు కనిపిస్తోంది. నేరాలు, నేరస్తులను సమ్రాట్ ప్రభుత్వం కట్టడి చేయలేకపోతోంది. ఇటువంటి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినందుకు నేను ఎంతో చింతిస్తున్నాను. నేరాలకు అడ్డుకట్ట వేయాలని, నేరస్తులను కఠినంగా శిక్షించాలని నేను ముఖ్యమంత్రి మళ్లీ విజ్ఞప్తి చేస్తున్నా’ అని చిరాగ్ వ్యాఖ్యానించారు.

**చాలా అసహ్యంగా ఉంది**

బిహార్‌లో నేరస్తులు యథేచ్చగా నేరాలు చేసి తప్పించుకుంటున్నారని చిరాగ్ అన్నారు. ఇటువంటి పరిస్థితిలో కూడా ప్రభుత్వ చేతగానితనాన్ని చూసి తనకు చాలా అసహ్యంగా ఉందని ఆయన పేర్కొన్నారు. నేరస్తులపై ప్రభుత్వానికి నియంత్రణ లేదని విమర్శించారు. నేరాలకు అడ్డుకట్ట వేయలేకపోతే దాని పరిణామాలు భవిష్యత్తులో తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. కాగా.. బిహార్‌తో పాటు కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమిలో ఎల్జేపీ భాగస్వామిగా ఉంది.

# టీఎంసీ పేరు, గుర్తు వివాదం.. ఈసీకి సుప్రీంకోర్టు కీలక డెడ్‌లైన్..

ఇంటర్నెట్ డెస్క్:

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పేరు, ఎన్నికల గుర్తుపై కొనసాగుతున్న వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరు వర్గాలు తమ వాదనలు, అఫిడవిట్లు సమర్పించేందుకు నాలుగు వారాల సమయం ఇచ్చింది. ఆ ప్రక్రియ పూర్తైన తర్వాత మూడు నెలల్లోగా వివాదంపై తుది నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. దీంతో మొత్తం వ్యవహారం నాలుగు నెలల వ్యవధిలో తేలేలా కాలపరిమితి ఏర్పడింది. అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పేరు, దాని రిజర్వ్‌డ్ ఎన్నికల గుర్తు అయిన ‘పూలు-గడ్డి’పై పార్టీలోని రెండు వర్గాలు హక్కు కోరుతున్నాయి. ఒక వర్గానికి మమతా బెనర్జీ నాయకత్వం వహిస్తుండగా, మరో వర్గంలో రితబ్రత బెనర్జి కీలకంగా ఉన్నారు. పార్టీ పేరు, గుర్తు, సంస్థాగత నియంత్రణ తమదేనంటూ ఇరు వర్గాలు ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాయి. ఈ వివాదంపై సెప్టెంబర్ 17న ఎన్నికల సంఘం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ పేరు, గుర్తుపై తుది నిర్ణయం వెలువడే వరకు ఇరు వర్గాలు వాటిని ఉపయోగించకూడదని ఆదేశించింది. రానున్న ఉప ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇరు వర్గాలకు ప్రత్యామ్నాయ పేర్లు, గుర్తులను కేటాయించింది. ఎన్నికల సంఘం మధ్యంతర ఉత్తర్వును సవాలు చేస్తూ మమతా బెనర్జీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అసలు పార్టీ పేరు, గుర్తును నిలిపివేయడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి డెడ్‌లైన్ విధించింది.

# రూ.5కే నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు

## ముషీరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం



హైదరాబాద్

మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ఉదయం ముషీరాబాద్ లో పర్యటించారు. ముందుగా బాగ్ లింగంపల్లి లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా నిర్వహించే స్ట్రీట్ వెండర్స్ కి సంబంధించిన ఎగ్స్ షాప్ ప్రారంభించారు. మహిళా సంఘాలకు 1.20 కోట్ల రూపాయల సున్నా వడ్డీ రుణాలు చెక్కు అందించారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫారం అందించారు. ముషీరాబాద్ లోని బాగ్ లింగంపల్లి వార్డ్ 163 వద్ద 1.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వాచిఆ డ్రెయిన్ సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, జిహెచ్‌ఎంసీ మున్సిపల్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ,ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గోన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడెఉతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ క్యాంటీన్లను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని అన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రతిరోజూ కష్టపడి పనిచేసుకుంటూ జీవనం సాగించే పేద, సామాన్య ప్రజలకు కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నాం. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం మహిళలకు ఆర్థిక వృద్ధి సాధించడానికి వారి చేత ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాటు చేస్తుంది ప్రభుత్వం తరపున అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ శాశ్వత నిర్మాణాలతో, అన్ని సౌకర్యాలతో క్యాంటీన్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రం సమీపంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించడం సంతోషంగా ఉంది. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నదే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోని మహిళలు కూడా పెద్ద సంఖ్యలో స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరాలని కోరుతున్నాను. ప్రభుత్వం మహిళా సంఘాలకు గతంలో రూ.5 లక్షల వరకు అందించిన వడ్డీలేని రుణ పరిమితిని రూ.10 లక్షల వరకు పెంచింది. గత మూడు సంవత్సరాలుగా వడ్డీలేని రుణాలపై వడ్డీని కూడా ప్రభుత్వమే చెల్లిస్తోంది. మహిళా సంఘాల ద్వారా ఇందిరమ్మ క్యాంటీన్లు నిర్వహించడంతో పాటు, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు, ఇతర ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులను కూడా అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటికే 600 బస్సులకు మహిళలను యజమానులను చేసింది పట్టణ ప్రాంతాల్లోనూ మహిళా సంఘాలకు ఈ అవకాశాలను విస్తరించాలనే ఆలోచన ఉంది. హైదరాబాద్ నగరంలోని మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పించేందుకు అర్హత ఉన్న సంఘాలను గుర్తించి, 100 శాతం రీపేమెంట్ సామర్థ్యం ఉన్న మహిళా సంఘాలకు అవకాశం కల్పించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ ని కోరుతున్నానని అన్నారు.

# ఎంపీల అనర్హత పిటిషన్ల ఆలస్యంపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ,

ఎంపీల అనర్హత పిటిషన్ల ఆలస్యంపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇతరులకు మార్గదర్శకాలు ఇచ్చే ముందు మనం అద్దంలో చూసుకోవాలని జస్టిస్ జోయ్ మల్యా బాగ్చీ పవర్ ఫుల్ కామెంట్స్ చేశారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ల కాలయాపనపై విచారణ సందర్భంగా న్యాయవ్యవస్థపై విమర్శలు చేశారు. కోర్టుల్లో ఆయా పెండింగ్ కేసులను గుర్తు చేస్తూ ఫిరాయింపుల నిరోధక చట్టం విచారణపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజాప్రతినిధుల అనర్హత పిటిషన్ల ఆలస్యంపై ఈ పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ బాగ్చీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. స్పీకర్లకు కఠిన కాలపరిమితి విధించే ముందు కోర్టుల్లో ఉన్న కేసుల పెండెన్సీని కూడా గుర్తించాలని వ్యాఖ్యానించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల ఫిరాయింపులపై స్పీకర్లు ఏళ్ల తరబడి నిర్ణయం తీసుకోకపోవడంపై ఈరోజు (సోమవారం) సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని గతంలో ఆదేశించినా అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. శాసన వ్యవస్థ ఆలస్యాన్ని ప్రశ్నించే సమయంలో న్యాయస్థానాల్లోనూ కేసుల ప్రక్రియ వేగవంతం కావాలని జస్టిస్ జోయ్ మల్యా బాగ్చీ స్పష్టం చేశారు.

# మరో కీలక ప్రయోగానికి సిద్ధమైన స్పేస్ ఎక్స్.. భారత్ మీదుగా..

ఇంటర్నెట్ డెస్క్:

పునర్వినియోగ రాకెట్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న స్పేస్ ఎక్స్ సంస్థ కీలక ప్రయోగానికి సిద్ధమైంది. స్టార్‌షిప్ రాకెట్ సాయంతో బ్రాడ్‌బాండ్ శాటిలైట్‌లను కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు నేడు ప్రయత్నించనుంది. స్టార్‌షిప్‌కు సంబంధించి ఇది 14వ ప్రయోగం. ఈసారి ఆర్బిటాల్ పరీక్షలో భాగంగా స్టార్‌షిప్ భూమి చుట్టూ ఆరుసార్లు చెక్కర్లు కొట్టనుంది. భారత్ మీదుగా కూడా ప్రయాణించనుంది. ఈ క్రమంలో తొలిసారిగా స్టార్‌లింక్ వీ3 శాటిలైట్‌లను కక్ష్యలోకి ప్రవేశపెడుతుంది. భూమి చుట్టూ పలుమార్లు పరిభ్రమించే సామర్థ్యాన్ని, శాటిలైట్లను క్షక్ష్యలోకి ప్రవేశపెట్టే సమార్థ్యాలను నిరూపించేందుకు స్పేస్ ఎక్స్ ఈ ప్రయోగం నిర్వహిస్తోంది. ఈ ప్రయోగం విజయవంతమైతే పునర్వినియోగ రాకెట్ సాయంతో శాటిలైట్లు, ఇతర గ్రహాంతర మిషన్లు చేపట్టేందుకు మార్గం మరింత సుగమం అవుతుంది. ఇలాంటి మిషన్లకు పునర్వియోగ రాకెట్స్ అత్యంత అనువైనవన్న భావనతో ఎలాన్ మస్క్ సారథ్యంలోని స్పేస్ ఎక్స్ స్టార్‌షిప్ రాకెట్స్‌ను అభివృద్ధి చేస్తోంది. భారత కాలమానం ప్రకారం, నేటి సాయంత్రం 5 -7 గంటల మధ్య ఈ ప్రయోగం నిర్వహించనున్నారు. ఈ విశేషాలు ప్రపంచవ్యాప్తంగా లైవ్ స్ట్రీమ్ చేయనున్నారు. స్పేస్ ఎక్స్ తెలిపిన వివరాల ప్రకారం, దాదాపు 10 గంటల పాటు ఈ ప్రయోగం నిర్వహించనున్నారు. 26 స్టార్‌లింక్ వీ3 శాటిలైట్లను కక్ష్యలోకి ప్రవేశపెడతారు. ఈ పరీక్షలో రాకెట్ కక్ష్యలోకి చేరుకోవడం, శాటిలైట్‌లను కక్ష్యలోకి ప్రవేశపెట్టే విధానం, ఆ తరువాత నియంత్రిత విధానంలో భూమీ మీదకు మళ్లీ చేరుకోవడం తదితర దశలన్నీ క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. దాదాపు 275 కిలోమీటర్ల ఎత్తున ఉన్న కక్ష్యలో స్టార్‌షిప్ ఈసారి ఆరు సార్లు భూమి చుట్టు పరిభ్రమిస్తుంది. ప్రయోగం చివర్లో పసిఫిక్ సముద్రంలో స్ప్లాష్ డౌన్ (దిగుతుంది) అవుతుంది. చరిత్రాత్మక ఫ్లైట్5 ప్రయోగంలో స్టార్‌షిప్ హెవీ బూస్టర్‌ను ( రాకెట్ ప్రాథమిక దశ) మళ్లీ ప్రయోగ టవర్ వద్ద క్యాచ్ చేసిన విషయం తెలిసిందే. ఈసారి మాత్రం శాటిలైట్లు కక్ష్యలోకి ప్రవేశపెట్టడంతో పాటు రాకెట్ గమనానికి సంబంధించి ఇతర కీలక అంశాలపై దృష్టిపెట్టనుంది. శాటిలైట్లను కక్ష్యలోకి ప్రవేశపెట్టే స్టార్‌షిప్ స్పేస్‌క్రాఫ్ట్‌తో పాటు హెవీ బూస్టర్ కూడా సముద్రంలో స్ప్లాష్ డౌన్ కానున్నాయి.

# ఘన సన్మాన కార్యక్రమం

బద్వేలు

బద్వేల్ మండల ప్రజా పరిషత్ సభ్యులు, జిల్లా ప్రజా పరిషత్ సభ్యులు సర్పంచుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా, బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో గల రాఘవేంద్ర గ్రాండ్ నందు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బద్వేల్ మున్సిపాలిటీ వైఎస్‌ఆర్సిపి పట్టణ అధ్యక్షులు సుందరరామిరెడ్డి అధ్యక్షుతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గౌరవ శాసన సభ్యురాలు శ్రీమతి డా. దాసరి సుధమ్మ , బద్వేల్ నియోజకవర్గ పరిశీలకులు,మాజీ ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లి మల్లికార్జున రెడ్డి , బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి కూడా మాజీ చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కడప అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు సింగసాని గురుమోహన్ , బద్వేల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ గోపాలస్వామి ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సింగసాని శివయ్య , బద్వేల్ కౌన్సిలర్లు బి.రమణ , ఆవుల శ్రీనివాసులు , రజిని ,. రామచంద్ర రెడ్డి , మన్యం సాంబశివ రెడ్డి శివ కోటి రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు ఇటీవల పదవీ విరమణ పొందిన సర్పంచులకు, ఎంపీటీసీ సభ్యులకు, జడ్పిటిసి సభ్యులకు సభాముఖంగా అభినందనలు తెలియజేయడం జరిగినది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి , కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు, పార్టీ సూచించిన ప్రతి అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేస్తూ, జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేసే వరకు అవిశ్రాంతంగా పోరాడాలని నాయకులు పేర్కొన్నారు. అనంతరం ఇటీవల పదవీకాలం పూర్తి చేసుకున్న జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల భవితకు బాసటగా ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం వీధుల్లో సైకిళ్ల సైన్యం!**

**కరణం చిక్కప్ప పాఠశాల మైదానంలో 1500 మందికి ఉచిత సైకిళ్ల పంపిణీ**

**విద్యార్థులతో కలిసి సైకిల్ తొక్కుతూ ప్రజలకు అభివాదం చేసిన ప్రజాప్రతినిధులు**

కళ్యాణదుర్గ్ భావి భారత పౌరుల చదువుల ప్రయాణానికి రెక్కలు తొడుగుతూ, కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు చేపట్టిన సేవా సంకల్పం పట్టణ ప్రజల మనసులను దోచుకుంది. స్థానిక కరణం చిక్కప్ప ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఘనంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని దాదాపు 1500 మంది నిరుపేద విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. పాఠశాలలకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడే గ్రామీణ, పేద విద్యార్థులకు ఈ సైకిళ్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ఆకాంక్షించారు.

# హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ పనులకు రూ.337.90 కోట్లు మంజూరు

అమరావతి

:హంద్రీ-నీవా సుజల స్రవంతి (హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్) ప్రాజెక్టు ఫేజ్-2 పనులకు ప్రభుత్వం సవరించిన పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల పరిధిలోని ప్రధాన కాలువ లైనింగ్, సొరంగం పనుల కోసం మొత్తం రూ.337.90 కోట్లు కేటాయిస్తూ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఉత్తర్వులు (జీవో ఆర్‌టీ నెం. 554) జారీ చేశారు. గతంలో ఈ ప్యాకేజీ-2 పరిధిలోని పనులకు రూ.158.19 కోట్లతో పరిపాలనా ఆమోదం లభించింది. ఇందులో కి.మీ. 260 నుంచి 280 వరకు కాలువ లైనింగ్‌కు రూ.64.20 కోట్లు, కి.మీ. 280 నుంచి 300 వరకు లైనింగ్ పనులకు రూ.57.80 కోట్లు, కి.మీ. 285.100 నుంచి 287.100 మధ్య సొరంగం పనులకు రూ.36.19 కోట్లు కేటాయించారు.

# మల్యాల మండలంలో కోతుల తీవ్ర బెడద..



అక్షరకలం/మల్యాల: మల్యాల మండలంలో కోతుల బెడద తీవ్రంగా మారింది. మల్యాల కొత్తపేట, ముత్యంపేట తదితర ప్రాంతాల్లో వానరాలు గుంపులుగా తిరుగుతూ ఇళ్లపై దాడులు చేస్తున్నాయి. ఇంట్లోని సామాన్లను ధ్వంసం చేయడమే కాకుండా, ప్రజలపై దాడులకు తెగబడుతుండటంతో కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, కోతులను పట్టుకుని అటవీ ప్రాంతానికి తరలించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మల్యాలలో వీధి కుక్కల కలకలం: భయంలో ప్రజలు..



అక్షరకలం/?మల్యాల : మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా నుంచి అంగడిబజారు వరకు వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. రాత్రి వేళల్లో వాహనాల వెంట పడుతుండటంతో వాహనదారులు, పిల్లలు బయటకు రావడానికి భయపడుతున్నారు. ఇటీవల కుక్కల దాడిలో పలువురు గాయపడ్డారని, అధికారులు తక్షణమే స్పందించి వాటిని అక్కడి నుంచి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

# అక్షరాస్యత పెంచేందుకు అమ్మకు అక్షరమాల.

**మహిళా సంఘాల సభ్యులందరూ చదువుకునేలా ప్రోత్సాహం.**

**జిల్లాలో ఉల్లాస్ పరీక్షలు విజయవంతం.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**



జోగులాంబ గద్వాల జిల్లాలో అక్షరాస్యతను పెంచే దిశగా అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో చదువుకున్న సభ్యుల సహకారంతో నిరక్షరాస్యులకు ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఒక మహిళ అక్షరాస్యురాలు కావడం అంటే ఒక కుటుంబంలో కొత్త వెలుగు తీసుకురావడమేనని పేర్కొన్నారు. ఇంటి ఇల్లాలు చదువుకుంటే తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడమే కాక విద్య ప్రయోజనాలను పొందే అవకాశం ఉందన్నారు. వయోజనులు కేవలం రాయడం, చదవడం మాత్రమే నేర్చుకోకుండా సారత్విక విద్యాపీఠం ద్వారా దూర విద్యలో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఇతర స్థాయి వరకు కూడా చదువుకునేందుకు మంచి అవకాశంగా తెలిపారు. అక్షరాస్యత పెరిగింది అంటే ప్రతి ఒక్క కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు ఆస్కారము ఉందన్నారు. చదువు మధ్యలో ఆపేసిన, నిరక్షరాస్యులు ప్రత్యేక వయోజన విద్యా కేంద్రాల ద్వారా చదువుకొని జీవితంలో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. ఇలా చదువుకున్న మహిళలకు ఈనెల 27న జిల్లా వ్యాప్తంగా ఉల్లాస్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించామన్నారు. అన్ని మండలాల్లో 33,783 మంది అభ్యర్థులకు గాను 24,832 మంది పరీక్షకు హాజరయ్యారని చెప్పారు. నాలుగు మునిసిపాలిటీలకు సంబంధించి 3077 మంది అభ్యర్థులకు గాను 2564 మంది పరీక్ష రాసినట్లు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ.. ఉద్యోగ అవకాశాలు

**జమ్మికుంట, సెప్టెంబర్28 ( అక్షర కలం ):**




జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ, ఉపాధి కల్పించేందుకు అభ్యర్థుల ఎంపిక కార్యక్రమాన్ని అక్టోబర్ 1న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. కళాశాల టీఎస్‌కేసీ (తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్) ఆధ్వర్యంలో హనుమకొండకు చెందిన సత్యం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టనున్నారు. ఆసక్తి ఉన్న యువతీ యువకులు కళాశాలకు హాజరై పేర్లు నమోదు చేసుకోవాలని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. రమేష్ సూచించారు. శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జమ్మికుంట లో పోయిన మొబైల్ ఫోన్లు తిరిగి అప్పగింత

**జమ్మికుంట, సెప్టెంబర్28 ( అక్షర కలం ):**

జమ్మికుంట పట్టణ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లపై సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా అందిన ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు ఐదు ఫోన్లను ట్రేస్ చేసి రికవరీ చేశారు. పట్టణ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో సి ఈ ఐ ఆర్ ఆపరేటర్ కానిస్టేబుల్ సౌమ్య ఫోన్లను గుర్తించారు. రికవరీ చేసిన ఐదు మొబైల్ ఫోన్లను వాటి యజమానులు కొమ్ము ప్రేమ్‌కుమార్, ఎండీ రియాజుద్దీన్, గాదె రాములు, ఎండీ సాదిక్, యాద వెంకటాచలంకు పోలీసులు అప్పగించారు. ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.




# ఎలినో ప్రభావాన్ని అధిగమించే ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపాలి....

**- కూరగాయల సాగుతూ నిరంతర ఆదాయం....**

**- ఉద్యానవన వ్యవసాయ శాఖ సమన్వయంతో జిల్లాలో కూరగాయల సాగు చేస్తున్న రైతులకు ప్రోత్సాహకాలు.....**

**- పాలి హౌస్ ద్వారా కూరగాయలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రైతు....**

**- ఆధునిక సాగు విధానాలను యువ రైతులు ఆదర్శంగా నిలవాలి...**

**- ముట్రాజ్ పల్లి లో ఉద్యాన పంటల క్షేత్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్....**

**- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....**

**మెదక్, సెప్టెంబర్ 28(అక్షర కలం)**

ఏలినో ప్రభావాన్ని అధిగమించే ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ రైతులకు సూచించారు. సోమవారం కొడిపల్లి మండలం, ముట్రాజ్ పల్లి గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని సంప్రదాయ వరి సాగును వదిలి పాలీహౌస్ లో 20 గుంటలలో కూరగాయలను సాగు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. ముందుగా పాలీహౌస్ లో కీరా



దోసకాయ సాగు చేస్తున్నగ్రామానికి చెందిన రైతు కె. రవీందర్ కు చెందిన పాలీహౌస్ ను కలెక్టర్ సందర్శించారు. రైతుతో సాగు ఖర్చు, దిగుబడి, మార్కెటింగ్ మరియు వస్తున్న ఆదాయం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాలీహౌస్లో కూరగాయల సాగు విధానంపై రైతు రవీందర్ కలెక్టర్ కు వివరిస్తూ రాష్ట్ర పథకం 2018-19 కింద ఏర్పాటు చేసిన ఈ పాలీహౌస్ లో ప్రస్తుతం యూరోపియన్ కీర దోసకాయ సాగు చేస్తున్నానని . 2000 చ.మీ పాలీహౌస్ లో 90 రోజులలో 25 నుండి 30 టన్నుల దిగుబడి వస్తుందని, పంటకు రూ. 7-8 లక్షల వరకు నికర లాభం వస్తుందని రైతు తెలిపారు. రైతును కలెక్టర్ అభినందించి, ఇలాంటి ఆధునిక సాగు విధానాలను యువ రైతులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.అనంతరం ఆయిల్ పామ్ లో పరాగ ఎన్ ఎం ఈ ఓ - గోపి పథకం కింద సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలో పరాగ సంపర్క పురుగులను (ఎలిడోబియస్ కామెరూనికస్) స్వయంగా కలెక్టర్ విడుదల చేశారు. ఈ పురుగుల వలన ఆయిల్ పామ్ లో పరాగ సంపర్కం సమర్థవంతంగా జరిగి, గెల బరువు మరియు దిగుబడి పెరుగుతుందని రైతులకు వివరించారు. ఆయిల్ ఫామ్ పంటను పరిశీలించి రైతులందరూ ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గుచూపి అధిక ఆదాయం పొందాలన్నారు. ఎమ్ ఐ డి హెచ్ పథకం కింద నిర్మించిన ఫామ్ పాండ్ (వ్యవసాయ కొలను) ను పరిశీలించారు. వేసవిలో ఉద్యాన పంటలకు రక్షక తడులు అందించడానికి ఈ కొలను ఎంతగానోఉపయోగపడుతుందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి ప్రతాప్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి, దేవ్ కుమార్ ఉద్యాన విస్తరణ అధికారులు, లివ్ పామ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జాతీయ స్థాయి ఉత్తమ పాఠశాల అవార్డు పాలమాకుల లిటిల్ ఫ్లవర్ స్కూల్ కు దక్కిన ఘనత ఎంఈఓ తంగిరెడ్డి దేశ్ రెడ్డి

**అక్షర కలం సిద్దిపేటసెప్టెంబర్28:**

నిసా ఎడ్యు ఎక్స్ పో గ్లోబల్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి బెస్ట్ నేషనల్ ఎక్సలెన్స్ స్కూల్ అవార్డుల ప్రధానోత్సవంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ జాతీయ స్థాయి ఉత్తమ పాఠశాల అవార్డును సొంతం చేసుకుని జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటింది. ఢిల్లీలో







జరిగిన ఈ అవార్డు ఫంక్షన్ లో దేశవ్యాప్తంగా ఉన్న అనేక ప్రముఖ పాఠశాలలు పోటీపడగా, విద్యా ప్రమాణాలు, విద్యార్థుల సమగ్ర వికాసం, మౌలిక వసతులు, ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ స్కూల్ అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికైంది.ఢిల్లీ నుండి తెచ్చిన ఈ అవార్డును మంగళవారం పాఠశాల ఆవరణలో ఘనంగా ఆవిష్కరించారు. నంగునూరు మండల విద్యాధికారి యం ఈ ఓ తగిరెడ్డి దేశిరెడ్డి చేతుల మీదుగా పాఠశాల ప్రిన్సిపల్ కు, డైరెక్టర్ కు అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ దేశిరెడ్డి మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లాలోనే నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యార్థులనుసర్వతోముఖాభివృద్ధి దిశగా నడిపిస్తున్న ఏకైక పాఠశాల లిటిల్ ఫ్లవర్ స్కూల్ అని కొనియాడారు. గ్రామీణ ప్రాంతంలో ఉంటూనే కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం అభినందనీయమని, ఈ అవార్డు పాలమాకుల గ్రామానికే గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కే. వర్గీస్,స్కూల్ డైరెక్టర్ పబ్బోజు సత్యం, ఉపాధ్యాయ బృందం టోజిన్, విద్యార్థులు,పాల్గొని పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

# ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా షహీద్ భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలు.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**

భారత యువత చిరకాల స్ఫూర్తి ప్రదాత, విప్లవ జ్యోతి షహీద్-ఏ-ఆజం భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలను ఏఐవైఎఫ్ ఇల్లందు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 24 సెంటర్, నెంబర్ 2 బస్తి భగత్ సింగ్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు రామకృష్ణ, ఎఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఈర్ల రవి లు మాట్లాడుతూ



"భగత్ సింగ్ 23 ఏళ్లకే దేశం కోసం ప్రాణాలర్పించాడని, ఆయన చేతిలో బాంబు మాత్రమే కాదు, భగత్ సింగ్ చేతిలో పుస్తకం కూడా ఉందని, చదువు, పోరాటం రెండూ యువతకు అవసరమని ఆయన చూపించిన దీశాలి అని ఆయన పేర్కొన్నారు. నేడు దేశంలో నిరుద్యోగం, మత విద్వేషాలు, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం పెరిగిపోతున్నాయని, ఇలాంటి సమయంలో భగత్ సింగ్ నినాదం ఇంక్విలాబ్ జిందాబాద్' మరింత అవసరమని తెలిపారు. సింగరేణిలో ఉద్యోగాల కోసం, ఇల్లందులోని యువతకు ఉపాధి కోసం, డ్రగ్స్, మత్తుకు బానిస కాకుండా యువతను చైతన్యం చేయడం కోసం ఏ ఐ వై ఎఫ్ పోరాడుతుందని, భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి యువకుడు ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి ,విగ్రహానికి పూలమాలలు వేసి, "భగత్ సింగ్ అమర్ రహే, ఇంక్విలాబ్ జిందాబాద్"అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు బాస శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ, ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉప సర్పంచ్ షెక్ ఖాసీం, ఉడుత ఐలయ్య,సాయిరి రాజేశ్వరరావు, దాట్ల శ్రీకాంత్, శరత్,సంతోష్ కుమార్, కిరణ్, సుమన్, రాంబాబు, యాదయగిరి, ప్రసాద్, చాట్ల గణపతి, జయ. ఏరియా నాయకులు, యువజన సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో పాలస్తీనా, క్యూబా, ఇరాన్ ప్రజలు చేసే పోరాటాలకు భారత ప్రజలు మద్దతుగా నిలవాలి.

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు.**

**ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.**

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**

స్వేచ్ఛ, సార్వభౌమత్వం కోసం పాలస్తీనా, క్యూబా, ఇరాన్ ప్రజలు చేసే పోరాటాలకు భగత్ సింగ్ స్ఫూర్తితో భారత ప్రజలు మద్దతుగా నిలవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి రంగారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, చంద్ర అరుణలు అన్నారు. భగత్ సింగ్ 119 వ జయంతి వారోత్సవాలలో భాగంగా ఇల్లందు పట్టణంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ ప్రజా సంఘాలు పిడిఎస్యు, పి వై ఎల్, పి ఓ డబ్ల్యు,టి యు సి ఐ, ఏ ఐ యు కె ఎస్ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు చీకటిని చీల్చుకుంటూ వెలుగులు విరజిమ్మే కాగడాల తో ప్రభాతబేరి మేల్కొల్పు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ



ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రారంభమై జగదాంబ సెంటర్,పాత బస్టాండ్ బుగ్గవాగు సెంటర్ మీదుగా బస్టాండ్ నుండి బుగ్గవాగు సెంటర్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, చంద్ర అరుణ లు పాల్గొని మాట్లాడుతూ భగత్ సింగ్ వలస ఆధిపత్యాన్ని సవాలు చేసి స్వాతంత్ర్య పోరాటాన్ని నిర్వహించడం వల్ల బ్రిటిష్ వలసవాదులు దేశాన్ని విడిచి వెళ్లారని అన్నారు. పాలస్తీనా క్యూబా,ఇరాన్ లో ప్రజలు ఆదిపత్యం,ఆక్రమణ, బలవంత ఒత్తిడిని ఎదుర్కొంటున్న ప్రజలకు మనం చూపే సంఘీభావం అంతర్జాతీయ వాద స్ఫూర్తిని సజీవంగా ఉంచుతుందని పేర్కొన్నారు. నేడు భారతదేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం కూడా అమెరికా సామ్రాజ్యవాద ఒత్తిడికి తలొగ్గి వాణిజ్య ఒప్పందం చేసుకొని మన వ్యవసాయ రంగానికి ఉరితాళ్లు బిగిస్తుందని అన్నారు. రష్యా ఆయిల్ కొనవద్దనే ఆంక్షలకు తలొగ్గడం ద్వారా మన ఆయిల్ ఖర్చు పెరిగి ప్రజలపై తీవ్రమైన భారం పడుతుందని అన్నారు. ఆధానీ మీద కేసు రద్దు కోసం తపించి అమెరికా ఆంక్షలుకు భారత ప్రభుత్వం లొంగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం కనీసం ఇరాన్ మీద దురాక్రమణ ఖండించలేదని, పాలస్తీనా లో నరమేధాన్ని ఖండించలేదని, దురహంకారి ఉన్మాది ఇజ్రాయిల్ ను పితృదేశమని కితాబు ఇచ్చిన మోడీ మృత్యుహేళనను సమర్థిస్తున్నాడని అన్నారు. ఈ నేపథ్యంలో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమే భగత్ సింగ్ సందేశం స్ఫూర్తి అని, భారతదేశ నుంచి పాలస్తీనా క్యూబా వరకు స్వేచ్ఛ కోసం జరిగే పోరాటాలను భగత్ సింగ్ స్ఫూర్తి ని కొనసాగిస్తూ నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు, పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ,టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్ బోసు, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి యదళ్ళపల్లి సావిత్రి, ఏ యూకేఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, కొమరారం సర్పంచ్ అజ్మీర బిచ్చ, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఆవుల కిరణ్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు బుర్ర రాఘవులు, పిడిఎస్యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి పూనెం కుమార్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న, టి యు సి ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, పి వై ఎల్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి వెలుగు శాంతారావు, పిఓడబ్ల్యు ఇల్లందు డివిజన్ కార్యదర్శి కోరం ముత్తక్క, ఏఐయూకెఎస్ ఇల్లందు మండల అధ్యక్షులు జూకంటి గాంధీ, ఏఐ యు కె ఎస్ మండల కార్యదర్శి బండారి సత్యం,అరుణోదయ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాంపాటి ప్రసాద్, సిపిఎంఎల్ మాస్ లైన్ ముత్తారపు కట్ట ప్రాంతీయ కార్యదర్శి కల్తి వెంకన్న, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొమరారం గ్రామ కార్యదర్శి వాంకుడోత్ శంకర్, పి వై ఎల్ ఇల్లందు డివిజన్ నాయకులు బాదావత్ రమేష్, పి వై ఎల్ నాయకులు దేవ, పి డి యస్ యూ జిల్లా నాయకులు గంగాధర గణేష్, చాందావత్ శ్రావణ్, శ్రావణి, హమాలీ సంఘం పాల్గొన్నారు.

# ఖమ్మంలో కదం త్రొక్కిన వేలాది రైతుకూలీలు

**అరుణపతాకాల ఎర్ర సముద్రమైన ఖమ్మం ఖిల్లా**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం:ఏఐకేయంయస్ 4వజాతీయమహాసభల సందర్భంగా సోమవారం ఖమ్మం పురవీదులు ఎరుపు మయం అయ్యాయి.ఉభయతెలుగు రాష్ట్రలు, తమిళ నాడు, ఒరిస్సా, బీహార్, పంజాబ్, ఝార్ఖండ్,పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుండి వచ్చిన మహాసభలు ప్రతినిధులు, రైతుకూలీ లు ప్రదర్శనలో పాల్గొన్నారు.ప్రదర్శన స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుండి మొదలై ఎర్రజెండాలు చేతబట్టి మయూరి సెంటర్, అంబేద్కర్ సెంటర్,ఇల్లెందుక్రాస్ రోడ్ మీదుగా బహిరంగ సభాస్థలి యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల కు చేరుకోవడానికి గంటన్నర సమయం పట్టింది.ప్రదర్శన అగ్రభాగాన కొమ్ము కళాకారులు, గిరిజన కళాకారులు, బంజారా కళాకారులు,డబ్బు,కోలాటం బృందాల కళాప్రదర్శనలు ఆకట్టు కానున్నాయి.ఈప్రదర్శనకు వివిధ రాష్ట్రాల జిల్లా రైతుకూలీ సంఘం నాయకులు నాయకత్వం వహించారు.ఏఐకెయంయస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య,ప్రదానం కార్యదర్శి అశీస్ మిట్టాల్,వెస్టుబెంగాల్ సుజయ్ ఝ, ఒరిస్సా నేత బాలచందర్ షడంగి, ఆంధ్రప్రదేశ్ నాయకులు సుధాకర్,చిట్టి పాటి వెంకటేశ్వర్లు, పంజాబ్ నిర్ణయంతో సింగ్, తెలంగాణా నుండి మండల వెంకన్న,వి.కోటేశ్వరరావు,బిక్షం,, దుర్గాప్రసాద్,గౌని ఐలయ్య,జెవిచలపతి రావు,బండారి ఐలయ్య ,ఆహ్వానసంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ యంయఫ్ గోపినాథ్,టి.వేణుతదితరులు నాయకత్వం వహించారు.ప్రదర్శన ఆసాంతం పట్టణ ప్రజలను ఆకట్టుకొంది.ప్రదర్శన ముందు కళా బృందాల ప్రదర్శన పట్టణ ప్రజలు ఆసక్తికరం గా లకించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# జిన్‌పింగ్‌ట్రంప్ భేటీపై ఉత్కంఠ

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అమెరికాలో మూడు రోజులపాటు పర్యటిస్తుండడంపై ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ పర్యటన ప్రపంచ వ్యవహారాలపై ప్రభావం చూపిస్తుందని, అమెరికాచైనా ద్వైధ్రువ ఆధిపత్యం పెరగడానికి దోహదం చేస్తుందని రాజకీయ అంచనాలు వెలువడుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బీజింగ్‌కు వెళ్లి వచ్చిన కేవలం నాలుగు నెలల తరువాతనే ఈ పర్యటన జరగడం విశేషం. ప్రపంచం లోని రెండు శక్తివంతమైన దేశాలైన చైనా అమెరికా మధ్య సంబంధాలు స్థిరంగా కొనసాగించాలనే ఆసక్తి ఈ పర్యటన ఆంతర్యంలా కనిపిస్తోంది. కొన్ని రోజుల క్రితం రష్యా, ఇరాన్‌లతో వాణిజ్యం కొనసాగించే ఏ దేశంపైనైనా 100% వరకు సుంకాలు (టారిఫ్‌లు) విధించే అధికారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు అమెరికా కాంగ్రెస్ కట్టబెట్టింది. రష్యా, ఇరాన్‌లకు చైనా అతి పెద్ద వాణిజ్య భాగస్వామి. అదే సమయంలో దక్షిణ కొరియా లోని బుసాన్‌లో అమెరికా చైనా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం గడువు కొద్ది వారాల్లో ముగియనుంది. అందువల్ల జిన్‌పింగ్ పర్యటనకు వాణిజ్య సంబంధాల పరంగా కూడా ప్రాధాన్యత కనిపిస్తోంది.

ఇద్దరు అధ్యక్షుల మధ్య జరగనున్న ద్వైపాక్షిక చర్చల్లో కృత్రిమ మేధ వల్ల ప్రమాదం ఉందనే భయాలు, వాణిజ్యం, సాంకేతికత, తైవాన్ సమస్య, వ్యూహాత్మక ఖనిజాలు, అంతర్జాతీయ సంబంధాల్లో ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గించుకునే ప్రయత్నాలు ఇవి ప్రధానంగా చర్చకు రానున్నట్టు తెలుస్తోంది. అమెరికా చైనా భాగస్వాములుగా ఉండాలని, ప్రత్యర్థులు కాదని జిన్‌పింగ్ అమెరికా పర్యటనకు ముందు వ్యాఖ్యానించడం చెప్పుకోతగ్గది. కృత్రిమ మేధ విషయంలో ఇరుదేశాల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. అమెరికా తన సాంకేతిక ఆధిపత్యాన్ని కొనసాగించాలని ఆకాంక్షిస్తుండగా, సాంకేతిక రంగంలో తన ప్రభావాన్ని విస్తరించేందుకు చైనా ప్రయత్నిస్తోంది. ఉద్యోగులపై ఏఐ పంజా ఈ వ్యూహంలో భాగంగా ఇటీవల బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాల్లో ప్రపంచ దక్షిణ దేశాల కోసం ఓపెన్ సోర్స్ ఎ3 సముదాయాన్ని ఏర్పాటు చేయాలని జిన్‌పింగ్ ప్రతిపాదించడం గమనార్హం. ఇక తైవాన్ సమస్య అమెరికా చైనా సంబంధాల మధ్య అత్యంత క్లిష్టమైన సమస్యగా కొనసాగుతోంది. ఈ విషయంలో చైనాతో ప్రత్యక్ష ఘర్షణకు వెళ్లకుండా వాస్తవ పరిస్థితులను పరిగణన లోకి తీసుకుని ఆచితూచి వ్యవహరించేందుకు ట్రంప్ ఆసక్తి చూపిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే అమెరికా ఇప్పటికీ తన దీర్ఘకాలిక తైవాన్ విధానాన్ని కొనసాగిస్తోంది. అలాగే తైవాన్ రిలేషన్స్ యాక్ట్ కింద అమెరికాకు ఉన్న చట్టపరమైన బాధ్యతలను కూడా కొనసాగిస్తోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సుమారు 42 శాతం వాటాను కలిగి ఉన్న ఈ రెండు దేశాలు ఇతర దేశ ప్రయోజనాలను పక్కన పెట్టి తమ పరస్పర ప్రయోజనాల కోసం మాత్రమే ఒప్పందాలు చేసుకుంటే ప్రపంచంలో ఒక రకమైన 'ద్వంద్వ ఆధిపత్యం' ఏర్పడుతుందని, ఇది అంతర్జాతీయ ప్రపంచ వ్యవస్థకు తీవ్రమైన విఘాతం కలిగించవచ్చన్న ఆందోళన కూడా కొన్ని దేశాల్లో వ్యక్తమవుతోంది. ఈ ఇద్దరు అధ్యక్షుల మధ్య భేటీ, తరువాతి పరిణామాలపై భారత్‌తోపాటు ఆసియా దేశాలు జాగ్రత్తగా అంచనా వేస్తున్నాయి. ఈ రెండు దేశాల మధ్య తాత్కాలిక ఒప్పందాలేమైనా కుదురుతాయా, లేక తమ సంబంధాల్లో మరింత స్థిరత్వం, స్పష్టత తీసుకువచ్చే ముఖ్యమైన పురోగతి సాధిస్తాయా లేక ఈ భేటీ ఆశించిన ఫలితాలు ఇవ్వకుండా మరింత ఉద్రిక్తతలకు దారి తీస్తుందా? అన్న ఆలోచనలో పడ్డాయి. జో బైడెన్ ప్రభుత్వం చైనాను సామర్థ్యాల విషయంలో పెద్ద సవాలుగా భావించేది. భారత్‌కు తగిన ప్రాధాన్యాత కల్పించేది. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడైన తరువాత కూడా చైనాతో పోటీ కొనసాగుతోంది. అయితే అమెరికాకు ప్రధాన భౌగోళిక, రాజకీయ ముప్పుగా చైనాను చూపించే విధానం చాలావరకు ట్రంప్ ప్రభుత్వం తగ్గించింది. 2025 జాతీయ భద్రతా వ్యూహంలో కూడా ఇదే కనిపిస్తోంది. చైనాతో తైవాన్ అంశంపై ఇటీవల జరిగిన ఉద్రిక్తతలో జపాన్‌కు మద్దతు ఇవ్వడానికి ట్రంప్ పెద్దగా ఆసక్తి చూపలేదు. చైనాపై అమెరికా మరింత అనుకూలమైన విధానాన్ని అవలంబిస్తే ఆసియాలో చైనా శక్తిని సమతుల్యం చేయడానికి భారత్ వంటి దేశాల



అవసరం అమెరికాకు కొంత తగ్గవచ్చు. భూమి ఎవరి సొత్తు? ట్రంప్ అప్పుడప్పుడు 'జి 2' ఆలోచనకు మద్దతు ఇవ్వడంపై భారత్‌తోపాటు మరికొన్ని దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జి2 అంటే ప్రపంచం లోని రెండు ప్రధాన సూపర్ పవర్స్ అయిన అమెరికా, చైనా కలిసి ప్రపంచం లోని అత్యంత ముఖ్యమైన విధానాలను నిర్ణయించడం అనే భావన. అలా జరిగితే చైనాతో సరిహద్దు వివాదం ఉన్న భారత్ వంటి దేశాల ప్రయోజనాలకు అమెరికా తక్కువ ప్రాధాన్యత ఇవ్వవచ్చనే ఆందోళన ఉంది. అమెరికా చైనా ఆధిపత్యంతో కూడిన 'జి2' వ్యవస్థ ఉద్భవిస్తున్న నేపథ్యంలో భారత్, జపాన్, కెనడా, ఆస్ట్రేలియా, యూరోపియన్ యూనియన్ వంటి మధ్యస్థాయి దేశాలు పరస్పరం మరింత సన్నిహితంగా సమన్వయం చేసుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. తద్వారా ప్రపంచం లోని బలమైన దేశాలు ఇతర దేశాలపై ఒత్తిడి, అధిపత్యం చెలాయించకుండా తమ ప్రయోజనాలను, సార్వభౌమత్వాన్ని రక్షించుకోవచ్చు. ఇదిలా ఉండగా, అమెరికాలో మధ్యంతర ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ట్రంప్ కార్యవర్గానికి ఈ భేటీ కీలకంగా మారింది. ఈ చర్చల పరిణామాలను తన విజయంగా ట్రంప్ ప్రచారం చేసుకుని ఎన్నికలకు సిద్ధమయ్యే అవకాశాలున్నాయి.

# కపిల్ చిట్‌ఫండ్ లో అంతా మోసం.?

--- చిట్టీ కట్టినా.. చెల్లింపు కోసం కన్నీళ్లే!

--- పాట పాడి 16 నెలలు గడిచినా రూ.7 లక్షలు అందని వేదన..

--- అధిక పెనాల్టీలు, కొర్రీల పేరుతో కాలయాపన చేస్తున్నారంటూ బాధితుడు అర్వపల్లి రామ్మోహన్ రావు అండ్ రేవంత్ ఆరోపణ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం, "అవసరానికి ఆదుకుంటుంది. కష్టకాలంలో ఆసరాగా నిలుస్తుంది" అనే నమ్మకంతో చెమటోడ్చి సంపాదించిన కష్టార్జితాన్ని కపిల్ చిట్‌ఫండ్ లో దాచుకుంటే, చివరకు ఆ కుటుంబానికి గుండెకోతే మిగిలింది. ఆపదలో ఆదుకోవాల్సిన డబ్బుల కోసం నెలల తరబడి కాళ్లరిగేలా తిరిగినా ఫలితం లేకపోవడమే కాకుండా, రకరకాల కొర్రీలు పెడుతూ మానసిక వేదనకు గురిచేస్తున్నారని ఇల్లందుకు





చెందిన అర్వపల్లి రామ్మోహన్రావు, రేవంత్ కన్నీటి పర్యంతమయ్యారు. ?సోమవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు రామ్మోహన్రావు తన ఆవేదనను వెలిబుచ్చారు. కపిల్ చిట్ ఫండ్ ఇల్లందు బ్రాంచ్ లో రూ. 15 లక్షల విలువైన రెండు చిట్టీలు వేసి, క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లిస్తూ వచ్చామని తెలిపారు. అయితే, ఒకసారి బ్రాంచ్ మేనేజర్ కి కట్టిన డబ్బులను సంస్థ ఖాతాలో జమ చేయకుండా కాలయాపన చేసి, తిరిగి తనపైనే భారీగా పెనాల్టీ విధించారని వాపోయారు. ఈ అన్యాయాన్ని గట్టిగా నిలదీసినందుకు, తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఇల్లందు బ్రాంచ్ నుండి ఖమ్మం బ్రాంచ్ కు మార్చేసి, తనకు తెలియకుండానే మరో ఇద్దరిని షూరిటీలుగా చేర్చుకున్నారని ఆరోపించారు. ?అంతటితో ఆగకుండా, తను పాడని మరో చిట్టీ నుండి పాడిన చిట్టీకి డబ్బును అనధికారికంగా బదిలీ చేశారని, ఖాళీ కాగితాలపై నోటీసుల పేరుతో నాటకమాడుతూ మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిట్టీ పాడి 16 నెలలు గడుస్తున్నా, రావాల్సిన రూ. 7 లక్షల పైకాన్ని (వడ్డీతో సహా) చెల్లించకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని కన్నీరు మున్నీరయ్యారు. ?కపిల్ చిట్ ఫండ్ యాజమాన్యం తీరుపై ఇప్పటికే చిట్ రిజిస్ట్రార్, జిల్లా రిజిస్ట్రార్, ఐజీ, డిఐజీ లకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి, తనకు రావాల్సిన డబ్బులను వడ్డీతో సహా ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు. తక్షణమే న్యాయం జరగకపోతే, కపిల్ చిట్ ఫండ్ వల్ల నష్టపోయిన మిగతా బాధితులను, తమ కుటుంబ సభ్యులను కలుపుకొని ఖమ్మం చిట్ ఫండ్ కార్యాలయం ఎదుట మహా ధర్నా చేపడతామని హెచ్చరించారు.

## దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ .. ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి



కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. సింగరేణి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన 8వ వార్డు సభ్యులు బి. రమేష్ గ్రామంలో 6 లక్షల అక్రమ బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని దీనికి సంబంధించి విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామంలో అధికంగా పెసర పంట సాగు చేశామని మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా పెసలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరగా, డిఎం మార్క్ ఫెడ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన సత్యం సర్వే నెంబర్ 92/1/2 లోని ఎకరం పట్టా భూమి ఆక్రమణకు గురైందని దీనిపై విచారణ చేసి తన భూమి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం తురకగూడెం గ్రామానికి చెందిన కొమ్ము భాగ్యలక్ష్మి తనకు ఫైలేరియా పెన్షన్ 2022 లో మంజూరు అయిందని, తనకు ఈమధ్య పెన్షన్ నిలిపి వేయడం జరిగిందని ఈ పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత యువతకు ఆదర్శం భగత్ సింగ్

అక్షర కలం/ సింగరేణి:

భగత్ సింగ్ జన్మించి, మరణించి శతాబ్దాలు దశాబ్దాలు గడుస్తున్న నేటి యువతీ యువకులకు నిత్యం ఆదర్శం భగత్ సింగ్ అని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డిఫ్×) జిల్లా ఉపాధ్యక్షులు ఆదేర్ల వినయ్ కుమార్ అన్నారు. సెప్టెంబర్ 28 భగత్ సింగ్ 119 వ జయంతి కార్యక్రమాన్ని డివైఎఫ్ఐ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతీ యువకులు ఎదుర్కొంటున్న విద్యా వైద్యం నిరుద్యోగ సమస్యలకు పరిష్కారం చూపులేకున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై





భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యా వైద్యం పిరమైపోయాయని చదువుకునే స్థితి నుంచి చదువు కొనే స్థితికి, వైద్యం వ్యాపారమయం అయిపోయిందని ఆయన విమర్శించారు. చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ లకు ప్రభుత్వం గా సంస్థలను ప్రజాధనాన్ని సంపదను అప్పనంగా కట్టబెడుతూ ఆశ్రిత పక్షపాత పెట్టుబడి దారి వ్యవస్థను పెంచి పోషిస్తున్నాయని ఈ కారణంగానే అంబానీ ఆధానీల ఆస్తులు వందల శాతం పెరిగాయని కానీ పేదల బతుకులు నిత్యవసర సరుకుల ధరల పెంపు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ఆకాశాన్ని అంటుతున్నాయని పెరిగిన ధరల కనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇచ్చిన ఉద్యోగ సంఖ్యను పూర్తి చేయకుండా బజ్జీలు పకోడీలు వేసుకోవడమే ఉద్యోగ అవకాశము అన్నట్లుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. చదివిన ప్రతి ఒక్కరికి చదువును బట్టి ఉపాధి అవకాశాలు కల్పించని కారణంగా 45 శాతం గరిష్టానికి నిరుద్యోగిత రేటు పెరిగిందని పేర్కొన్నారు. విద్య వైద్యం ఉపాధి అవకాశాల కోసం ఉద్యమించే స్థితికి వచ్చిందని నేటి యువతీ యువకులు భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలుములభరత్, గడ్డందిలీప్,గాదె నరేష్, తాళ్లూరిరాజా, కిన్నెరకిరణ్, వాడపల్లిఉపేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జిల్లా కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ నిరసన..

సీఈసీ గ్యానేష్ కుమార్ దిష్టిబొమ్మ దహనం

ఇల్లందకుంట, సెప్టెంబర్ 28 (అక్షర కలం):

ఏఐసీసీ పిలుపు మేరకు, టీపీసీసీ, డీసీసీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాలతో జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన



కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేష్ కుమార్ తీసుకున్న నిర్ణయాలను నిరసిస్తూ ఆయన రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్యానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఎన్నికల ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. తెలంగాణలోనూ జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించినట్లు వార్తా సంస్థలు వెల్లడించాయి.కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్, కనుమల్ల సంపత్, గూడెపు ఓదెలు, ఉప్పుల శ్రీనివాస్‌రెడ్డి, భోగం చిరంజీవి, భోగం సాయి, మూడేళ్ల రమేష్, బండి మల్లయ్య, గురుకుంట్ల స్వామి, ఆరే రమేష్‌రెడ్డి, ముష్కి కుమారస్వామి, బైరెడ్డి కొండల్‌రెడ్డి, కోడం రజిత, బొమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి.

అదనపు కలెక్టర్ నర్సింగరావు, ప్రజావాణికి 65 ఫిర్యాదులు.

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

ప్రజావాణికి వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశపు మందిరంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు



మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్ తో కలిసి అదనపు కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ వారం మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయన్నారు. సీఎం ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి బుధవారం అన్ని శాఖల అధికారులు తమ సిబ్బందితో సమావేశాలు నిర్వహించి, ప్రజావాణి ఆర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులందరూ సకాలంలో హాజరు కావాలని, నిర్లక్ష్యం చూపే వారికి మెమోలు జారీ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. దివ్యాంగులకు సంబంధించిన పోస్టుల ఖాళీల వివరాలు, రోస్టర్ పాయింట్స్ రిజిస్టర్ లను ఆయా శాఖల వారీగా ఈనెల 30వ తేదీలోగా సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వివిధ వస్తువులతో ప్రతి సోమవారం కలెక్టరేట్లో స్టాల్ ఏర్పాటు చేస్తుండడంతో అధికారులు, ప్రజలు, కలెక్టరేట్ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## గిరిజన దర్బార్ లో విన్నవించిన దరఖాస్తుల సమస్యలు యూనిట్ అధికారులుత్వరితగతినపరిష్కరించండి. డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన,

అక్షర కలం / భద్రాచలం

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలనుండి గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చే గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత యూనిట్ అధికారులకు పంపుతూ వివిధ సమస్యల గురించి అర్జీలు పెట్టుకున్న గిరిజనుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున వివిధ సమస్యల గురించి గిరిజన దర్బార్ లో విన్నవించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఎస్ డి సి ట్రైబల్ వెల్ఫేర్ ఆనంద్ కుమార్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏ డి ఎం హెచ్ ఓ సైదులు మరియు యూనిట్ అధికారుల సమక్షంలో ఆమె అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఈరోజు గిరిజన దర్బార్ కు ఎక్కువ శాతం గిరిజనులు పోడు భూముల పట్టాల కొరకు, గిరి వికాసం ద్వారా సబ్సిడీపై కరెంటు, బోరు, మోటార్ల కొరకు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు, అలాగే భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ,గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి బోరు, మోటార్లు ఇప్పించుట కొరకు, మారుమూల ప్రాంత గిరిజన గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం, కరెంటు ఇప్పించుట కొరకు, సోలార్ విద్యుత్ సరఫరా ఇప్పించుట కొరకు, నూతనంగా మత్స్య సొసైటీలు ఏర్పాటు కొరకు, వితంతు, ఒంటరి మహిళ, ఆసరా పెన్షన్లు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, అలాగే దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆమె అన్నారు.గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో మరియు ఆన్లైన్ ద్వారా నమోదు చేసి విడతలవారీగా అర్హులైన ప్రతి గిరిజనుల సమస్యలు పరిష్కరిస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు,ఏపీఓ పవర్ వేణు, కొండరెడ్ల విభాగం అధికారి గనియా నాయక్,జేడీఎం మిషన్ భగీరథ ఏ ఈ ఈ ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హెచ్ ఈ ఓ గావ్'ం విభాగాలకు చెందిన సిబ్బంది నరేందర్, నాగేశ్వరరావు, విజయ్ తదితరులుపాల్గొన్నారు



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట

# కోహ్లీ అరుదైన మైలురాయి

వెస్టిండీస్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ మరో చారిత్రాత్మక మైలురాయిని అందుకున్నాడు. ఈ మ్యాచ్ లో మెరుపు సెంచరీ చెలరేగిన కోహ్లీ.. వన్డేల్లో 15,000 పరుగుల మార్క్‌ను దాటిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాకుండా ఈ మైలురాయిని 303 ఇన్నింగ్స్‌లలోనే చేరుకున్నాడు. సచిన్ టెండూల్కర్ 15,000 వన్డే పరుగులు పూర్తి చేయడానికి 377 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. దీంతో 15,000 వన్డే పరుగుల మార్క్‌ను అత్యంత వేగంగా అందుకున్న బ్యాటర్‌గా కోహ్లీ రికార్డు సాధించాడు. కాగా, ఈ మ్యాచ్ లో విండీస్ జట్టుపై 8 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించారు.





# విశ్రాంతి లేకుండా మ్యాచ్‌లు.. షెడ్యూల్‌పై సింధు తీవ్ర అసంతృప్తి

ఆసియా క్రీడల బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో భారత స్టార్ షట్లర్ పివి సింధు ఓటమి పాలయ్యారు. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్‌లో చెన్ యూ ఫీ (చైనా) చేతిలో 11-12, 21-18, 21-10 తేడాతో ఓడిపోయారు. అనంతరం సింధు మాట్లాడుతూ.. ఆసియా క్రీడల బ్యాడ్మింటన్ షెడ్యూల్ నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తగినంత విశ్రాంతి సమయం ఇవ్వకుండా వెను వెంటనే మ్యాచ్‌లు నిర్వహించారని పేర్కొన్నారు. 24 గంటల వ్యవధిలో మూడు సింగిల్స్ మ్యాచ్‌లు నిర్వహించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. "24 గంటల వ్యవధిలో మూడు మ్యాచ్‌లు ఆడడం అనేది కేవలం మానసిక సన్నద్ధతకు సంబంధించిన విషయం మాత్రమే కాదు. సుదీర్ఘమైన మ్యాచ్‌లు జరిగినప్పుడు.. కచ్చితంగా శరీరానికి విశ్రాంతి అవసరం. ఆటలో మంచి స్థితిలో ఉన్నప్పటికీ విశ్రాంతి లేకపోవడం వల్ల అలసటతో కాళ్లు కదలవు. నేను మెరుగైన ఆట తీరు కనబర్చానని అనుకుంటున్నాను. కానీ, మ్యాచ్‌ల నిర్వహణ సమయాలు మరింత మెరుగ్గా ఉంటే బాగుండేది" అని సింధు పేర్కొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# 'నారాయణమ్మ' పాటతో సందడి.. 'ఆదర్శ కుటుంబం' తొలి సింగిల్ విడుదల

విక్టరీ వెంకటేష్ హీరోగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆదర్శ కుటుంబం'. శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో హీరోయిన్. తాజాగా ఈ సినిమా నుంచి మరో అప్‌డేట్ వచ్చింది. 'నారాయణమ్మ' అంటూ సాగే పాట లిరికల్ వీడియోని చిత్ర బృందం విడుదల చేసింది. తమన్ సంగీతం అందించిన ఈ పాటకి రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు. రామ్ మిరియాలా, ప్రభా బంగారిగల్లా ఈ పాటను ఆలపించారు. ఇక భాను మాస్టర్ కొరియోగ్రాఫీ పాటని మరో లెవల్‌కి తీసుకెళ్లింది. డింపుల్ హయాతి. నివేతా పేతురాజ్, శ్రీనిధి శెట్టిలతో కలిసి వెంకీ మామా డ్యాన్ ఇరగదీశారు. విడుదలైన కొద్ది సమయంలోనే ఈ పాట ట్రెండింగ్‌లోకి వచ్చింది.



# నా జీవితంలో ఇలాంటి కథ వినలేదు

ఫహాద్ ఫాజిల్ హీరోగా ఆర్కా మీడియా వర్క్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్‌లపై శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని, ఎస్ఎస్ కార్తికేయ నిర్మించిన చిత్రం 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'. శశాంక్ ఏలేటి దర్శకుడు. అక్టోబర్ 2న మూవీ రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో ఫహాద్ ఫాజిల్ మీడియాతో మాట్లాడుతూ.. 'కార్తికేయ నాకు ఫోన్ చేసిన 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' కథ గురించి చెప్పారు. శశాంక్ వచ్చి కథ చెప్పారు. నా జీవితంలో అసలు ఇలాంటి ఓ కథను వినలేదు. విన్న వెంటనే నాకు చాలా నచ్చింది. 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' అనే చిత్రంలో ప్రేమ, ఆప్యాయత, అనుబంధం వంటి చాలా ఎలిమెంట్స్ ఉంటాయి. మ్యాజిక్ అనే పార్ట్ ఒక అంశం మాత్రమే. ఈ సినిమాలో లోతైన అంశాలు, భావోద్వేగాలెన్నో ఉన్నాయి. చాలా మందికి చాలా విషయాల్ని అర్థమయ్యేలా చెప్పే చిత్రం ఇదవుతుంది. ఈ సినిమాని చాలా వరకు రియల్ లొకేషన్‌లలోనే షూట్ చేశాం. చిన్నపాప సారా అద్భుతమైన నటి. కెమెరా ముందు ఎంతో ఆర్గానిక్‌గా నటిస్తుంది. ఎంతో యాక్టివ్‌గా, ఎనర్జిటిక్‌గా చేసింది. 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్ చిత్రంలో నా పాత్ర అద్భుతంగా ఉంటుంది. నా కారెక్టర్‌లోని జర్నీ కొత్తగా ఉంటుంది. చెడు నుంచి మంచిగా మారే ఆ జర్నీ అందరికీ నచ్చుతుంది. కాల భైరవ సంగీతం సినిమాకి ప్రాణం పోసింది. బాలకృష్ణ సినిమాలోని డైలాగ్ ఈ సినిమా కోసం టైటిల్ పెట్టే క్రమంలో బాలయ్య బాబుని కలిశాం. తెలుగు పరిశ్రమలోకి నాకు స్వాగతం పలికారు. మా సినిమాలోని కొన్ని సీన్స్ చూపించాం. ఆయన చాలా ఎంజాయ్ చేశారు. రాజమౌళి మా సినిమాలోని కొన్ని సీన్స్ చూసి సలహాలు ఇచ్చారు. ఫైనల్ ప్రొడక్ట్ చూసి ఆయన హ్యాపీగా ఫీలయ్యారు. ఆర్కా బ్యానర్‌లోనే మరొక సినిమా చేస్తున్నాను. వచ్చే ఏడాదిలో ఆ ప్రాజెక్ట్‌ను ప్రకటిస్తారు' అని అన్నారు.



# 'డ్రాగన్' నుంచి తాజా కబురు.. ఎన్టిఆర్ అభిమానుల్లో సందడి

ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో యంగ్ టైగర్ ఎన్టిఆర్ నటిస్తున్న చిత్రం 'డ్రాగన్'. కొద్ది రోజుల క్రితం వచ్చిన ఈ సినిమా గ్లింప్స్ ఎన్టిఆర్ ఫ్యాన్స్‌ని ఫుల్ ఖుషీ చేసింది. తాజాగా ఇక బ్రేకులు లేకుండా ఈ సినిమా షూటింగ్ జరుగనుందని తెలిసింది. కొద్ది రోజుల క్రితం భుజం గాయం బారిన పడ్డ ఎన్టిఆర్ ఈ మధ్యే కోలుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన ఫిజియోథెరపి చేయించుకుంటున్నారు. దీంతో అక్టోబరులో ఆయన సినిమా సెట్స్‌కి వెళ్లేందుకు ఆస్కారం ఉందని తెలుస్తోంది.




# సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

-- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత డిమాండ్

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





భారత ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేష్ కుమార్ ను సీఈసీ పదవి నుంచి తొలగించి తక్షణమే అరెస్టు చేయాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ గారు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముందు మహాధర్నా, నల్ల రిబ్బన్స్ ధరించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ భారీ ధర్నాకు దేవరకొండ శాసనసభ్యులు హాజరై మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థను బిజెపి మోడీ అమిత్ షాలు ఖూనీ చేస్తున్నారని సామాన్య ఓటర్లను తొలగించి బిజెపికి లబ్ధి జరిగేలా సీఈసీ ప్రధానాధికారి జ్ఞానేష్ కుమార్ ని అడ్డం పెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ ఓటు చోరీ అంశాన్ని లేవనెత్తారని పేదల ఓట్లను గంపగుత్తగా తొలగించి రాజకీయ లబ్ధి పొందుతున్న బిజెపికి దేశాన్ని పాలించే హక్కు లేదని అన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లను తొలగించారని ఈ చర్య అనైతికమని తక్షణమే పార్లమెంట్లో ప్రధాని మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారిన సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను తొలగించి తక్షణం అరెస్టు చేయాలని వారు జిల్లా డిఆర్ఓ కు మెమొరండం సమర్పించారు. అనంతరం జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు చామల శ్రీనివాస్, ఓ బిసి సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి, ఎండి ముంతాజ్ అలీ, లింగాల వెంకన్న, దొండ రమేష్, గుడిపాటి లక్ష్మీనారాయణ, వేమన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వెంకటయ్య యాదవ్, గాథగొని కొండయ్య, ఎడ్ల ప్రవీణ్, చింత ధనుంజయ్, అన్నబోయిన సుధాకర్, మేకల రాజేందర్ రెడ్డి, ఏళ్ల రవీందర్ రెడ్డి, రాఘవరెడ్డి, శామ్ సుందర్ రెడ్డి, ఈద శేఖర్,చింత యాదగిరి, హరికృష్ణ, పగడాల లింగయ్య, చర్లపల్లి గౌతమ్, పగిల్ల రాజు, వేముల గోపీనాథ్, నరేందర్, ఉగ్గిడి శ్రీను, అశోక్, మిట్టపల్లి నాగరాజ్, ఆకటి సైదులు,బాలకృష,రాంబాబు నాయుడు,మధు ప్రసాద్, పన్నాల రాఘవరెడ్డి,గాయం శామ్ సుందర్ రెడ్డి,వావిల్ల దేవదాస్,మానుపటి రమేష్, ఎండి అజీజ్, గణేష్, అరుణ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ వార్షిక మహాజన సభ ఘనంగా నిర్వహణ

-- వార్షిక ప్రణాళికలు, ఆడిట్ నివేదికలకు ఏకగ్రీవ ఆమోదం



**అక్షరకలం బిబినగర్**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వార్షిక జనరల్ బాడీ మీటింగ్ (మహాజన సభ) చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ అధ్యక్షతన వైభవంగా జరిగింది. ఈ సమావేశంలో గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ నివేదికలు, లాభనష్టాల వివరాలను చైర్మన్ శ్యామ్ గౌడ్, వైస్ చైర్మన్ వాకిటి చంద్ర శేఖర్ రెడ్డి సభ్యుల ముందు ఉంచగా, అందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. రాబోయే సీజన్‌లో రైతులకు స్వల్పకాలిక రుణాలు, ఎరువులు, విత్తనాల లభ్యతపై సమగ్రంగా చర్చించి బడ్జెట్ తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వాకిటి చంద్ర శేఖర్ రెడ్డి, పాలకవర్గ కమిటీ సభ్యులు ఉప్పలంచి శ్రీకాంత్, కట్ట పెంటమ్మ నరసింహ, రంగోళ్ళ శ్రీనివాస్, వంగూరి శివకుమార్, మైలారం నరసింహ, గండు బస్వయ్య యాదవ్, శెట్టి బాలమణి రాములు, అంబెపు బాలరాజు, సురకంటి ధన్ పాల్ రెడ్డి, భానోతు వినోద్ నాయక్, వనం శ్రీశైలం గౌడ్, సహకార శాఖ అధికారులు, సీఈఓ, రైతులు పాల్గొన్నారు.

# ఓట్ల చోరీకి నిరసనగా కాంగ్రెస్ ధర్నా

--- సిఇసి జ్ఞానేష్ కుమార్ రాజీనామాకు డిమాండ్



**అక్షరకలం యాదాద్రి భువనగిరి**

?ఓట్ల అక్రమ తొలగింపును నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ?ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ భాస్కర రావుకు వినతిపత్రం సమర్పించారు. దేశంలో 13 కోట్లు, తెలంగాణలో 72 లక్షల కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లను అక్రమంగా తొలగించారని బీర్ల అయిలయ్య ఆరోపించారు. ఈ అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి (జజుజ) జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

# తాను చదివిన బడికి మరిచిపోలేని సేవ

**చిట్యాల, సెప్టెంబర్ 28 (అక్షర కలం)**



ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో అంతటి ఈశ్వర్ గౌడ్ విద్యార్థులకు ఐడెంటిటీ కార్డులను విరాళంగా అందించారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులందరికీ ఐడెంటిటీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంతటి ఈశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత తరంలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన ఎంతో అవసరమని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. విద్యార్థిగా ఇదే పాఠశాలలో చదివి, అనంతరం ఆరు సంవత్సరాల పాటు ప్రైవేటు ఉపాధ్యాయుడిగా సేవలందించి, ప్రస్తుతం పాఠశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చెరుకు పాండు, ఉపాధ్యాయులు సైదులు, రమాదేవి, అంతటి వనిత, గురిజహిమ బిందు, గంగాపురం సరిత, శంకరమ్మ, అంతటి ఈశ్వర్ గౌడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో చండూరు విద్యార్థుల ప్రతిభ.. 17 పతకాలు కైవసం!

**అక్షరకలం,?చండూరు**

నల్గొండలోని శివాంజనేయ గార్డెన్‌లో నిర్వహించిన “షాటోకాన్ 11వ తెలంగాణ స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్ - వారియర్స్ కప్” పోటీలలో చండూరు పట్టణానికి చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. ?స్థానిక గీతా విద్యాలయం, గాంధీజీ పాఠశాల, సన్ షైన్ పాఠశాల మరియు జెడ్పీహెచ్‌ఎస్ (గ్రామా) చండూరు పాఠశాలలకు చెందిన 17 మంది విద్యార్థులు తమ కరాటే ప్రతిభతో గోల్డ్ (స్వర్ణ), సిల్వర్ (రజత), బ్రాంజ్ పతకాలను సాధించి చండూరు పేరును రాష్ట్రస్థాయిలో నిలబెట్టారు.



?కరాటే మాస్టర్లకు ప్రశంసల జల్లు: ?విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్ది పతకాలు సాధించేలా ప్రోత్సహించిన కరాటే మాస్టర్లు కారింగు రవి, బోడ సాయిరాం లను ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. ?అలాగే జె.కె. కరాటే అసోసియేషన్ ప్రతినిధులు, మాస్టర్లు రాపోలు సుదర్శన్, అంతటి సోములు, కల్లూరి నగేష్, నాగార్జున, శ్రీధర్ మరియు ఐతరాజు రవి మాస్టర్ లు విజేతలైన విద్యార్థులతో పాటు, శిక్షణ ఇచ్చిన కారింగు రవి, బోడ సాయిరాం మాస్టర్లను ఘనంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

# పేదల ఇంట పెళ్లి సందడి కళ్యాణ లక్ష్మి భరోసా

**అక్షర కలం, చౌటుప్పల్**



సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని జనగాం గ్రామానికి చెందిన లబ్ధిదారులు శనిగళ్ళ శ్రీలత,నేరడి కవిత,తండా అనూష, కొండూరి నిహారిక, లకు ప్రభుత్వం అందిస్తున్న కల్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కును మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) శ్రీనివాస్ రెడ్డి,జనగాం గ్రామ సర్పంచ్ లోడే రఘు గౌడ్,చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కల్యాణ లక్ష్మి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెక్కు అందుకున్న లబ్ధిదారు సీఎం రేవంత్ రెడ్డి,కి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి గ్రామ సర్పంచ్ లోడే రఘు గౌడ్ ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం,ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించాలి

-- ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్‌కరణ్ రెడ్డి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించాలని స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అన్ని శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, వారి సమస్యను అర్థం చేసుకుని సకాలంలో పరిష్కారం చూపాలని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రజావాణికి సంబంధించిన దరఖాస్తులను ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉంచకుండా త్వరగా పరిష్కరించాలని అధికారులతో కోరారు. పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వారం రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సోమవారం రెవిన్యూ శాఖకు 66, ఇతర శాఖలకు 82 మొత్తం 148 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా రెవిన్యూ అధికారి దశరథ మాట్లాడారు. శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ,జిల్లా గ్రామీణ అభివృద్ధి పిడి శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్దనుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# రేబీస్ నివారణకు టీకా, తక్షణ చికిత్సే శరణ్యం

-- ప్రపంచ రేబీస్ దినోత్సవంలో అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



ప్రపంచ రేబీస్ దినోత్సవం సందర్భం గా జంతు హింస నివారణ సంఘం నల్గొండ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు రేబిస్ అనేది ప్రధానంగా సోకిన కుక్కలు, ఇతర జంతువుల కాటు, గీతలు లేదా లాలాజలం ద్వారా మనుషులకు సంక్రమించే ప్రాణాంతక వైరల్ వ్యాధి. అయితే, సమయానికి తగిన వైద్య చికిత్స మరియు జంతువులకు క్రమం తప్పకుండా యాంటీ-రేబిస్ టీకాలు వేయడం ద్వారా రేబిస్‌ను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. జంతువు కరిచిన వెంటనే గాయాన్ని సబ్బు, ప్రవహించే నీటితో కనీసం 15 నిమిషాల పాటు శుభ్రంగా కడగాలి. అనంతరం ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి/ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్యుల సూచన మేరకు యాంటీ-రేబిస్ టీకాలు, అవసరమైన చికిత్స తీసుకోవాలి. ప్రజలు తమ ఇళ్లలోని కుక్కలు, పిల్లులు, ఇతర పెంపుడు జంతువులకు నిర్దిష్ట కాల వ్యవధిలో యాంటీ-రేబిస్ టీకాలు వేయించడంతో పాటు, వాటిని బాధ్యతాయుతంగా సంరక్షించాలని అధికారులు కోరారు. వీధి కుక్కల పట్ల కూడా జంతు సంక్షేమ నిబంధనలకు అనుగుణంగా బాధ్యతాయుతమైన నియంత్రణ, టీకాలు, స్టెరిలైజేషన్ చర్యలు చేపట్టడం ద్వారా రేబిస్ నియంత్రణకు సహకరించాలని సూచించారు. పిల్లలు ముఖ్యంగా తెలియని కుక్కలు లేదా ఇతర జంతువులను ఆటపట్టించకుండా, వాటిని అనుమతి లేకుండా తాకకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. “రేబిస్‌ను నివారించవచ్చు -- ప్రతి జంతువుకు టీకా, ప్రతి కాటుకు తక్షణ చికిత్స” అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చింది. ప్రజలు అపోహలను నమ్మకుండా, జంతువుల కాటు లేదా గీతలు సంభవించినప్పుడు వెంటనే వైద్య సలహా తీసుకోవాలని, రేబిస్ నివారణలో పశుసంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి డాక్టర్ జి వి రమేష్, ట్రైని కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి డిఆర్డిఏ పీడీ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసికల్లాసానికి దోహదపడతాయి...

**తుంగతుర్తి సెప్టెంబర్ 28 (అక్షర కలం)**



క్రీడలు మానసిక ఉల్లాసా నికి దోహదపడతాయని పి ఎ పి ఎస్ సి గుడిపాటి సైదులు, మండల విద్యాధికారి లింగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకన్న అన్నారు. సోమవారం తుంగతుర్తి మండలం వెలుగు పల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్జీఎఫ్ నియోజకవర్గ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రీడలు మానసిక స్థిరత్వానికి ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు పాఠశాల దశలోనే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా ఆరు మండలాల నుంచి పాల్గొన్న విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయి జట్టుకు ఎంపిక కావాల్సింది కోరారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి పాఠశాల చైర్మన్ భాగ్యమ్మ ఆయా మండలాల పీడీలు పీఈటీలు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 30న కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళా.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28:**



రైతులకు వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత, ప్రభుత్వ పథకాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని బెల్లంపల్లిలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 30న ఉదయం 9 గంటలకు కిసాన్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పంటల సాగులో నూతన పద్ధతులు, ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, వ్యవసాయ నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తారని తెలిపారు. వ్యవసాయ పథకాలు, ఆధునిక సాగు విధానాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలపై కళారూపాల ద్వారా వివరించడం జరుగుతుందని, జిల్లాలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కిసాన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## నార్కట్‌పల్లిలో అదనపు కలెక్టర్ వాహనానికి తప్పిన పెను ప్రమాదం




**నార్కట్‌పల్లి : సెప్టెంబర్ 28 (అక్షర కలం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ ధారా వేణుగోపాల్ ప్రయాణిస్తున్న అధికారిక వాహనం సోమవారం రోడ్డు ప్రమాదానికి గురైంది. హైదరాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వెళ్తుండగా నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి కామినేని ఫ్లైఓవర్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. జాతీయ రహదారి--65పై వెళ్తున్న కంటైనర్ వాహనం నిర్లక్ష్యంగా మలుపు తిప్పడంతో అదనపు కలెక్టర్ వాహనం వెనుక భాగాన్ని ఢీకొట్టినట్లు సమాచారం. దీంతో అధికారిక వాహనం వెనుక భాగం దెబ్బతింది. అయితే అదనపు కలెక్టర్ ధారా వేణుగోపాల్‌తో పాటు వాహనంలో ఉన్న ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ఈ ప్రమాద సమాచారం అందుకున్న నార్కట్‌పల్లి ఎస్సై ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు..

# పనిచేస్తేనే పదిలం... లేదంటే ప్యాకప్ !

### గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులే కీలకం
### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి
### మెరుగ్గా పనిచేసేవారే మునుగోడులో ఉండాలి
### తాగునీరు, పారిశుధ్య సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశం
### మునుగోడు క్యాంపు కార్యాలయంలో 28 గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

గ్రామాల సర్వాంగీణ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్రే అత్యంత కీలకమని, వారు బాధ్యతాయుతంగా, సమయపాలన పాటిస్తూ పనిచేసినప్పుడే గ్రామాలు ప్రగతిపథంలో పయనిస్తాయని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో మండలంలోని 28 గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యలపై ఆయన సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో సెక్రటరీ అందుబాటులో ఉంటూ పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచితేనే ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడుకోగలుగుతామని పేర్కొన్నారు. గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థను విస్తరించడానికి, తాగునీటి సమస్యలను శాశ్వతంగా అధిగమించడానికి అవసరమైన అభివృద్ధి పనుల అంచనాలను (ఎస్టిమేషన్లు) తక్షణమే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీధుల పరిశుభ్రత, చెత్త సేకరణ, డంపింగ్ యార్డుల నిర్వహణ, వీధిదీపాల పునరుద్ధరణపై కూలంకషంగా చర్చించారు.

**పనితీరు ఆధారంగానే కొనసాగింపు !**

నియోజకవర్గంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరును తాను ఎప్పటికప్పుడు ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నానని, మెరుగ్గా పనిచేసే అధికారులకు మాత్రమే ఇక్కడ స్థానం ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పనితీరు మార్చుకోకపోతే అభివృద్ధి కుంటుపడుతుందని, బాధ్యతరాహిత్యంగా వ్యవహరించేవారు వెళ్లిపోవచ్చని సుతిమెత్తగా హెచ్చరించారు. ఇకపై ప్రతి నెలా సెక్రటరీల పనితీరుపై నివేదికలు తెప్పించుకుంటానని, అధికారుల పనితీరుపైనే గ్రామాల ప్రగతి ఆధారపడి



ఉంటుందని వెల్లడించారు. ముందుచూపుతో వేసవి తాగునీటి ప్రణాళికలు ఎల్ నినో ప్రభావంతో రాబోయే కాలంలో గడ్డు పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉందని, ఇప్పటినుంచే ముందుచూపుతో ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వచ్చే వేసవి కాలంలో నియోజకవర్గంలో ఎలాంటి తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే, గ్రామ పంచాయతీల్లో రాత్రింబవళ్లు శ్రమిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ల సమస్యలు, ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ?ఈ సమీక్షా సమావేశంలో మునుగోడు ఎంపీడీవో, తహసీల్దార్, ఎంపీవో, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 'సన్న' బియ్యం సంక్షేమం

### -- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి 6 లక్షల మందికి రేషన్ కార్డులు
### --15వేల కోట్ల ఉచితంగా
### 6 కిలోల సన్న బియ్యం
### --రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి



ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం ఇస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం అయన నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ నియోజకవర్గానికి సంబంధించి ఎస్.వి గార్డెన్స్ లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, అలాంటిది తాము అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నామని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి 6 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని,3 కోట్ల 48 లక్షల మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు 15000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో గతంలో 86 వేల 960 రేషన్ కార్డులు ఉంటే తాము అధికారంలోకి వచ్చాక జనవరి 2025 నుండి ఇప్పటివరకు 101688 రేషన్ కార్డులు ఇచ్చామని, మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రస్తుతం స్మార్ట్ రేషన్ కార్డుల సంఖ్య ఒక లక్ష 526 కి చేరిందని తెలిపారు. గతంలో 2,56,000 మందికి రేషన్ బియ్యం ఇస్తుండగా, తాము అదనంగా 42,000 మందికి రేషన్ రేషన్ ఇస్తున్నామని, ప్రస్తుతం రెండు లక్షల 98,590 మందికి సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటి విడుదలపై మంత్రి



మాట్లాడుతూ ప్రస్తుతం నాగార్జునసాగర్ ఆయకట్టు కింద వేసిన పంటలు కాపాడడం తో పాటు, వచ్చే వేసవి ఆపై వరకు ప్రజలకు తాగునీటిని అందించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మిర్యాలగూడ నియోజకవర్గం లో 878 కోట్ల రూపాయలతో 6 లిఫ్టు ఇరిగేషన్లకు శంకుస్థాపనలు చేయగా, తాము అధికారంలోకి వచ్చాక 175 కోట్ల రూపాయలు మంజూరు చేసి ఆ పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో చేపట్టిన 6 లిఫ్ట్ ఇరిగేషన్ లను తమ హయాంలోనే పూర్తి చేస్తామని తెలిపారు.నియోజకవర్గంలోని దున్నపోతుల గండి, బత్తలపాలెం, కేశవాపురం, వీర్లపాలెం, నెల్లికల్ తదితర ఎత్తిపోతల పథకాలకు నిధులు విడుదల చేశామని ,ఈ హయాంలోనే వాటిని పూర్తి చేస్తామని,బ్రాహ్మణ వెల్లేముల, ఉదయ సముద్రం, ఐటిపాముల లను తమ హాయంలోనే పూర్తి చేస్తామని తెలిపారు. జూన్ 2028 నాటికి ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను పూర్తి చేసి ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 3,50,000 ఎకరాలకు సాగునీరందిస్తామని తెలిపారు. అలాగే నక్కలగండి, డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి గ్రామానికి చౌక ధర దుకాణం మంజూరు చేస్తామని , నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, నర్సింగ్ కళాశాల పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్తామని, అలాగే మిర్యాలగూడ పట్టణంలోని ఫ్లైఓవర్ కు సంబంధించిన ఫైలు క్లియర్ చేస్తామని ,మిర్యాలగూడ బస్టాండ్ ఆధునికరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కానీ తాము అధికారంలోకి వచ్చాక స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఎల్ నినో ప్రభావం వల్ల నాగార్జున సాగర్ నుండి సాగునీటిని విడుదల చేయడం లేదని, ప్రస్తుతం ఉన్న పంటలు కాపాడడంతో పాటు, చెరువులను నింపడం, హైదరాబాద్ వరకు తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని, తమ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతామని, రైతులకు సాగునీరందించే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు .
మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, పేదలందరికీ సన్నబియనిస్తున్నామని, మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నదని తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేయాలని, అర్హత ఉన్న ప్రతి గ్రామానికి చౌకధర దుకాణం



మంజూరు చేయాలని, మిర్యాలగూడ లో ఎన్ఎస్ పి స్థలంలో తహసిల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నిధులు కేటాయించాలని, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూడాలని, డిఎంఎఫ్ టి , సిఎస్ఆర్ నిధుల ద్వారా అన్ని గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా, రేషన్ కార్డులలో కొత్తవారిని చేర్చడం జరిగిందని, ప్రతి రేషన్ కార్డుదారుకు సన్న బియ్యం ఇవ్వడం జరుగుతున్నదని, స్మార్ట్ రేషన్ కార్డు వల్ల బియ్యం తీసుకున్నది లేనిది తెలుసుకునే వివరాలతో పాటు, పూర్తి వివరాలను ట్రాక్ చేసే అవకాశం ఉందని అన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో సుమారు మూడు లక్షల జనాభా లో లక్ష 1688 స్మార్ట్ రేషన్ కార్డులివ్వడమే కాకుండా, 11 కోట్ల రూపాయల సబ్సిడీతో సన్నబియ్యం ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ సుధ మాట్లాడారు. మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, పౌరసరఫరాల డిఎం రాంపతి నాయక్, డిఎస్ఓ వెంకటేష్, స్థానికతహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్,నియోజకవర్గంలోని తహసిల్దారులు, ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.

# బడి బాగుకే ప్రాధాన్యం..
# కలెక్టర్ చంద్రశేఖర్

### అక్టోబర్ 25 నాటికి యూనిఫాంల పంపిణీ పూర్తి చేయాలి
### సీఎస్ సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్
### 100% హాజరు, శానిటేషన్, కలుషితం లేని ఆహారం అందించడమే లక్ష్యం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

విద్యార్థులు బాగా చదువుకునేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఇందుకుగాను జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో రెసిడెన్షియల్ విద్యా వ్యవస్థ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఇదే అంశంపై సమీక్షిస్తూ విద్యార్థులు బాగా చదివేందుకు విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు కల్పించి మంచి చదువు ద్వారా పిల్లల్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదు, నూటికి నూరు శాతం హాజరు, కలుషిత ఆహారం లేకుండా, శానిటేషన్ నూటికి నూరు శాతం ఉండేలా తప్పనిసరిగా అన్ని విద్యాసంస్థలను తనిఖీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా విద్యాశాఖ అధికారులతో పాటు, జిల్లాలోని సీనియర్ అధికారులు కూడా ప్రతి విద్యా సంస్థను తనిఖీ చేసి ఆయా పాఠశాలలో ఉన్న లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాలను నూటికి నూరు శాతం పరిశీలన జరిపి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అలాగే జిల్లాలో ఉన్న 1245 పాఠశాలలకు గాను 1190 పాఠశాలల్లో పరిశీలించగా, 58 పాఠశాలలో టాయిలెట్స్ లేవని తమ దృష్టికి వచ్చిందని, వీటిని ఏర్పాటు చేస్తే నూరు శాతం టాయిలెట్లు పూర్తి చేసిన వారమవుతామన్నారు. సీనియర్ అధికారులు ప్రతి పాఠశాలలో ఒక అంశాన్ని తీసుకొని రానున్న 15, నెల రోజుల్లో అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకొని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, తద్వారా విద్యలో మంచి ఫలితాలు వచ్చే విధంగా చూసే బాధ్యత అందరిపై ఉందని, ముఖ్యంగా క్లిష్టమైన సమస్యలను ముందుగా గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, అనంతరం పిల్లల విద్యను పెంపొందించడంపై దృష్టి సారించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రెండు అంశాల పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలుషిత ఆహారం, పాము, ఎలుక కాట్లు, తదితరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పాఠశాలను సీనియర్ అధికారులైన గ్రూప్ వన్ ,గ్రూప్ టు అధికారులు చూడాల్సిన అవసరం ఉందని, జిల్లా కలెక్టర్లు, సీనియర్ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు తప్పనిసరిగా పాఠశాలలు, హాస్టళ్లు చూడాలని, విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరు నూటికి నూరు శాతం ఉండాలని, అన్ని పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని, అద్దె భవనాలలో ఉండే పాఠశాలలకు సంబంధించిన అద్దెను వెంటనే చెల్లించాల్సి ఉందని, అక్టోబర్ 25 నాటికి అన్ని పాఠశాలల్లో యూనిఫార్మ్స్ పంపిణీ పూర్తి కావాలని ,ఎఫ్ ఆర్ ఎస్ పై కలెక్టర్లు నిరంతరం సమీక్షించాలని, అలాగే పాఠశాలలో ఉన్న ల్యాబ్స్ ను వినియోగించుకోవాలని, డాష్ బోర్డును క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్రావు, శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, సంక్షేమ శాఖల అధికారులు, టి ఎస్ ఎం ఐ డి సి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.





# ప్రజావాణిలో 11 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ



**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ 11 ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీస్‌స్టేషన్ల అధికారులతో మాట్లాడి చట్టపరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. బాధితులకు ఆలస్యం లేకుండా న్యాయం జరిగేలా ఫిర్యాదుల పరిష్కారాన్ని పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నమ్మకమే పోలీస్ శాఖకు ముఖ్యమని, సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా ప్రజావాణి ద్వారా పోలీసు అధికారులను సంప్రదించవచ్చన్నారు. భూ వివాదాలు, ఆస్తి సమస్యలు, కుటుంబ కలహాలు తదితర అంశాల్లో చట్ట ప్రకారం పరిష్కారం చూపుతామని తెలిపారు. సోమవారం వచ్చిన 11 ఫిర్యాదుల్లో భర్త వేధింపులకు సంబంధించి 1, గొడవలకు 2, భూ వివాదాలకు 3, స్థలం ఆక్రమణకు 2, ఇతర సమస్యలకు సంబంధించి 3 ఫిర్యాదులు ఉన్నాయి. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మంగళవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# సైబర్ మోసాలపై వయోవృద్ధులు అప్రమత్తంగా ఉండాలి.

### ఓటీపీ, ఏటీఎం పిన్, యూపీఐ పిన్ వంటి రహస్య వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దు





**కరీంనగర్, సెప్టెంబర్ 28 (అక్షర కలం):**

అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలపై కరీంనగర్‌లోని ప్రణామ్ డే కేర్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వయోవృద్ధులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ వయోవృద్ధులు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్ బ్రాంచ్ ఎస్ఐ జ్యోత్స్న మాట్లాడుతూ ఓటీపీ, ఏటీఎం పిన్, సీవీవీ, పాస్‌వర్డ్, యూపీఐ పిన్ వంటి రహస్య వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయకూడదని, అనుమానాస్పద ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసం జరిగిన వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వొడితల ప్రణవ్

**వీణవంక, సెప్టెంబర్ 28 ( అక్షర కలం ):**

వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జున్నుతుల మల్లారెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మరణించగా, సోమవారం హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. ?ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం



కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు

### కావాలి: జోగులాంబ గద్వాల జిల్లా గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి మంజుల

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**



ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టు లో ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశానుసారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నషా ముక్త యువ -వికసిత్ భారత్ అనే కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ఈరోజు గట్టు పురవీధుల గుండా డ్రగ్స్ లేని సమాజం లో భాగస్వాములు కావాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులచే హెల్త్ డిపార్ట్ మెంట్ మరియు అధ్యాపకులు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి . మంజుల మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్-2047 లో భాగంగా మాదకద్రవ్యాలు లేని సమాజ నిర్మాణంలో యువకులను భాగస్వామ్యం చేయడం కోసం ఈ అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలు యువత మరియు ప్రజల జీవన శైలిని దెబ్బతీసి వారి కుటుంబాలకు ఆర్థిక, ఆరోగ్యకరమైన ఇబ్బందులు కలిగేలా చేస్తాయని వీటి ద్వారా కుటుంబాలు నాశనం అవుతాయని తెలిపారు. కావున విద్యార్థులు ప్రజలు మాదకద్రవ్యాల పై అవగాహన పెంచుకొని వాటికి దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన భారతదేశ అభివృద్ధి లో సహకారం అందించాలన్నారు. మాదకద్రవ్యాలు వాడడం చట్ట పరంగా తప్పు అని మరియు వాటిని ఎక్కడైనా అమ్ముతున్నట్లు తెలిసినట్లయితే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె ఎస్ డి రాజు, అధ్యాపకులు లాలు, రాఘవేంద్ర, జయరాజు, శ్రీదేవి, ఆయేషా,సుప్రజ, భరత్, శేఖర్, నాన్ టీచింగ్ సిబ్బంది గోపాల్ , మోహన్ నరసింహులు, హెల్త్ డిపార్ట్ మెంట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థినికి ఈటీసీఏ చేయూత

### ...రూ.50 వేల ఆర్థిక సాయం అందజేసిన వ్యవస్థాపక అధ్యక్షుడు పిచర్ల కిరణ్‌కుమార్



రాయికల్ సెప్టెంబర్ 28(అక్షర కలం): ఆర్థిక ఇబ్బందులతో వైద్య విద్యను కొనసాగిస్తున్న రామాజీపేట గ్రామానికి చెందిన వైద్య విద్యార్థిని కనికరపు అంజలికి ఈటీసీఏ అండగా నిలిచింది. దుబాయ్‌లోని ఈటీసీఏ వ్యవస్థాపక అధ్యక్షుడు పిచర్ల కిరణ్‌కుమార్‌తో పాటు సంఘ సభ్యులు స్పందించి సోమవారం రామాజీపేట గ్రామానికి చేరుకుని అంజలి కుటుంబ సభ్యులకు రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిచర్ల కిరణ్‌కుమార్ మాట్లాడుతూ అంజలి వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసే వరకు అండగా ఉంటామని తెలిపారు. భవిష్యత్తులో ఆమె విద్యకు అవసరమయ్యే ఖర్చులను సైతం భరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు తెలిపారు. వైద్య విద్యార్థినికి ఆపన్నహస్తం అందించిన ఈటీసీఏ వ్యవస్థాపక అధ్యక్షుడు కిరణ్‌కుమార్, సంఘ సభ్యులను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రామాజీపేట సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉప సర్పంచ్ సుధీర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వాసరి రవి, వెంకటేశ్వర్లు, బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల బీమా చెక్కు పంపిణీ



**రాయికల్ సెప్టెంబర్ 28(అక్షర కలం):**

రాయికల్ మండలం ఉప్పు మడుగు గ్రామానికి చెందిన బొల్లారం గంగరాజశీ అనే వ్యక్తి రాయికల్ కేడీసీసీబీలో ఖాతాదారుడు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ప్రధానమంత్రి జీవన జ్యోతి పథకం కింద ఖాతాదారునికి రెండు లక్షల రూపాయలు భీమా చెక్కు మంజూరు కాగా సోమవారం నామిని బొల్లారం గంగుకు బ్యాంకు మేనేజర్ రామకృష్ణ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. అనంతరం బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ కేవలం సంవత్సరానికి 436 రూపాయలతో ప్రతి ఖాతాదారునికి రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఖాతాదారులు తప్పనిసరిగా ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీని ద్వారా ఖాతాదారులకు భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకులో డిపాజిట్లు, ఉపాధి కల్పన కోసం రాయితీ రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజా స్వామ్యం లో ఓటు ప్రధాన ఆయుధం... జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల సెప్టెంబర్ 28 (అక్షర కలం)**

ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సార్ పై ఏకపక్ష విధానానికి వ్యతిరేకంగా రాజీనామా చేయాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2002 లో సమగ్ర ఓటర్ నమోదు ప్రక్రియ కు అనుగుణంగా అప్పుడు నమోదు చేసుకున్న వారికి ఇప్పుడు సార్ ప్రక్రియ లో ధ్రువ పత్రాలు అందజేసినా మళ్ళీ నోటీసులు రావడం అనేది చాలా విడ్డూరంగా ఉందని అన్నారు కేంద్ర ఎన్నికల కమిషనర్ తీరు తో బీద మధ్యతరగతి ప్రజలకు చాలా ఇబ్బంది. ఓట్లు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రజా స్వామ్యం లో ఓటు ప్రధాన ఆయుధం. బిఎల్ఓ లకు సరైన పత్రాలు అందజేసినా ఎలక్షన్ కమిషన్ మళ్లీ నోటీసులు ఇవ్వడం జరిగిందని అన్నారు. దేశంలో ఓట్ల గల్లంతు,తొలగింపు వల్ల ఆయా రాష్ట్రాల్లో సీఎం లు కూడా ఓడిపోయిన ఘటనలు జరిగాయి. అధికారం మారడం 2 శాతం తో మారతాయని 10 శాతం పైగా ఓట్ల తొలగింపు తో అధికార బీజేపీ కేంద్ర ఎన్నికల కమిషన్ కుమ్మక్కు అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ పక్షాన బీద మధ్యతరగతి ప్రజలు ఉంటారని అలాంటి వారి ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బంగారం వెండి ధరలు గ్యాస్ పెట్రోల్ ధరలు పెంచారు. నిత్య అవసరాల ధరలు పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం వైఖరి తో సామాన్యుడు సతమతం అవుతున్నాడు. కేంద్ర ప్రభుత్వం బంగారం కొనవద్దు,ఇంధన పొదుపు లో భాగంగా కారు లో ప్రయాణం తగ్గించాలి అని,గ్యాస్ వాడకం తగ్గించాలి అని చెప్పడం హాస్యాస్పదం గా ఉంది సార్ ప్రక్రియ లో నాకు మాజీ మంత్రి రాజేశం గౌడ్ కి నోటీసులు వచ్చాయి అంటే సామాన్య ప్రజల పరిస్థితి పట్ల ఆలోచన చేయాలని, అన్ని ధ్రువ పత్రాలు సరిగా ఉండి బిఎల్ఓ లకు పత్రాలు అందజేసినా తమకే నోటీసు లు వేస్తే సాధారణ ప్రజల పరిస్థితి అర్థం చేసుకోవాలని అన్నారు. ఓటు చోరీ పై మళ్ళీ దేశంలో యువత ప్రజానీకం ఉద్యమం చేసే అవకాశం ఉందని అన్నారు. జగిత్యాల జిల్లా ప్రజల పక్షాన కేంద్ర ఎన్నికల కమిషనర్ ఏకపక్ష నిర్ణయాల వ్యతిరేకంగా రాజీనామా చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ దినేష్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,జూఏషి నాయకులు కృష్ణ రావు,బండ శంకర్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి,మున్సిపల్ చైర్మన్ లు,మండల పార్టీ అధ్యక్షులు సర్పంచులు కౌన్సిలర్ లు మార్కెట్ చైర్మెన్ లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తీలేరులో దేవాలయాల నిర్మాణ పనులు చురుగ్గా :



**నారాయణపేట, సెప్టెంబర్,28, అక్షర కలం;**

మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీదేవత, శ్రీశ్రీశ్రీ గజ్జలమ్మ దేవత నూతన దేవాలయాల నిర్మాణ పనులు గ్రామస్తుల ఆధ్వర్యంలో చురుగ్గా కొనసాగుతున్నాయి. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి రూ.2,500 చొప్పున విరాళాలు సేకరించి ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు గ్రామ సర్పంచ్ మురారి, ఉపసర్పంచ్ అశోక్‌కుమార్ తెలిపారు. గ్రామస్తుల ఐకమత్యంతో ఆలయాల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని వారు పేర్కొన్నారు. గ్రామ దేవతల ఆలయాలు నిర్మించడం వల్ల గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు మరింత బలపడటంతో పాటు, భక్తులకు పూజలు నిర్వహించేందుకు సౌకర్యం కలుగుతుందని చెప్పారు. నిర్మాణ పనుల్లో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని వివరించారు. ఆలయాల నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి కుటుంబానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు బసవరాజు, వెంకట్‌రాములు, తదితరులు పాల్గొని నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయాల నిర్మాణం పూర్తయిన అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

# కొత్త బోరు వేయించినా నీరు రాక.. రైతు శివాజీరెడ్డి ఆవేదన :



**నారాయణపేట, సెప్టెంబర్,28, అక్షర కలం:**

నారాయణపేట జిల్లా, మరికల్ మండలం, అప్పంపల్లి గ్రామానికి చెందిన రైతు శివాజీరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ధన్వాడ మండల శివారులోని మందపల్లి సమీపంలో ఆయనకు వ్యవసాయ బోరుతో సహా ఆరు ఎకరాల భూమి ఉంది. ఈ సీజన్‌లో సుమారు లక్ష రూపాయల వ్యయంతో ఆరు ఎకరాల్లో వరి సాగు చేశారు. కానీ, సకాలంలో వర్షాలు రాక నీరు అందక పొలం బీటలు వారి, వరి చేను ఎండిపోతోంది.
దీంతో భయాందోళనకు గురైన శివాజీరెడ్డి, నీటి సమస్య పరిష్కారం కోసం కొత్త బోరు వేయించారు. అయితే, అందులో నీరు రాకపోవడంతో అదనంగా 60,000 రూపాయల అప్పు తెచ్చిపెట్టుకున్నారు. ప్రస్తుతం ఉన్న పాత బోరు నీటిని ఆపి, ఆపి పంపిణీ చేస్తోంది. దీంతో కేవలం అర ఎకరం మాత్రమే నీరు అందుతోంది. మిగిలిన 5.5 ఎకరాల్లో చేను ఎండిపోతోంది. "ఈ ఏడాది సుమారు రెండు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలి" అని శివాజీరెడ్డి "అక్షర కలం" దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త బోరు వేయించినా నీరు రాకపోవడం, రోజురోజుకు పంట ఎండిపోతున్న దృశ్యాలు చూసి పొలానికి వెళ్లాలంటే కూడా మనసొప్పడం లేదని ఆయన వాపోయారు. కాబట్టి, తమ సమస్యను అర్థం చేసుకుని ప్రభుత్వం తగిన సహాయం అందించాలని కోరారు.



శివాజీరెడ్డి, అప్పంపల్లి గ్రామం, మరికల్ మండలం, నారాయణపేట జిల్లా

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955